


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 11-03-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 177 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### మేక్ ఇన్ ఇండియాలో

## పెట్టుబడి పెట్టండి

- సముద్రప్రాంతంపై సహకారానికి ఒప్పందం
- ఫ్రాన్స్‌కు మోదీ ఆహ్వానం



న్యూఢిల్లీ : స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఫ్రాన్స్‌లోనే కాకుండా భారతదేశ రాజ్యాంగంలో లోతుగా వేళ్ళూనుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఫ్రాన్స్ ప్రజలు, భారతీయులు ఇరు దేశాల గురించి మరింత తెలుసుకోవాలని ఆకాంక్షించారు. మనం రెండు సుస్థిర దేశాల వారసులమన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో శనివారం ద్వైపాక్షిక చర్చల అనంతరం ఆయనతో కలిసి ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు.

మేక్రాన్‌తో కలిసి మీడియాతో మోదీ మాట్లాడుతూ హిందూ మహాసముద్రంలో విస్తృత సహకారానికి ఉమ్మడి వ్యూహాత్మక స్వప్నం (విజన్) ప్రకటించారు. ప్రజల మధ్య సంబంధాల గురించి మాట్లాడుతూ మైగ్రెంట్ మొబిలిటీ, పార్టనర్‌షిప్‌ను పటిష్టపరిచేందుకు భారతదేశం సిద్ధంగా ఉందన్నారు. భారతదేశం, ఫ్రాన్స్ రక్షణ సహకారంలో నూతన చరిత్రను ఆవిష్కరించే ఒప్పందం కుదరడం హర్షణీయమన్నారు.

భారత్-ఫ్రాన్స్ మధ్య సహాయ సహకారాలు మరింత బలపడ్డాయి. ఒకేసారి రెండు దేశాల మధ్య 14 ఒప్పందాలు తరువాయి 2లో

### వ్యాపారులకు

## జీఎస్‌టీ శుభవార్త



న్యూఢిల్లీ : రిటర్న్ ఫైలింగ్‌కు ప్రస్తుత విధానాన్ని మూడు నెలలు పెంచుతూ వస్తువులు, సేవల పన్ను (జీఎస్‌టీ) మండలి శనివారం నిర్ణయం తీసుకుంది. సమ్మరీ సేల్స్ రిటర్న్ జీఎస్‌టీఆర్-3బీని జూన్ వరకు దాఖలు చేయవచ్చునని తెలిపింది. సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ విలేకర్లతో మాట్లాడారు.

రాష్ట్రాల మధ్య సరకు రవాణాకు ఎలక్ట్రానిక్ వే బిల్లు (ఈ-వే బిల్లు)ల విధానాన్ని వచ్చే నెల 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామని చెప్పారు. ఒకే రాష్ట్రంలో రవాణాకు ఈ-వే బిల్లులను వచ్చే నెల 15 నుంచి ప్రారంభించి, దశలవారీగా అమలు తరువాయి 2లో

### మరిన్ని సంస్కరణలు

## రావాల్సిన అవసరం ఉంది

సమస్యలు వెంటాడుతున్నాయి .. విద్యుత్ మిగులు రాష్ట్రంగా అవతరించింది

దిల్లీలో జరిగిన 51వ స్కోచ్ సదస్సులో కేటీఆర్



దిల్లీ: దేశంలో మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దేశం అభివృద్ధి చెందుతున్నా.. మరో వైపు సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. దిల్లీలో జరిగిన 51వ స్కోచ్ సదస్సులో పాల్గొన్న ఆయన రాష్ట్రంలో వృద్ధిరేటు, ప్రాంతాల అభివృద్ధి , నైపుణ్యాల అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. దేశంలోనే అన్ని రంగాల్లో తెలంగాణ ముందుకు వెళ్తోందని చెప్పారు. సీఎం కేసీఆర్ కృషితో విద్యుత్ సమస్యలను తరువాయి 2లో



## కేంద్రం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

- ప్రజలకోసం అలుపెరగని పోరాటం మాది
- వైకాపాకు రాజకీయ లబ్ధి, కేసుల మాఫీపైనే శ్రద్ధ
- ఏపీ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాక కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు. శనివారం తరువాయి 2లో

### సురేశ్ ప్రభుకు

## విమానయాన శాఖ అప్పగింత



దిల్లీ: కేంద్ర వాణిజ్య పన్నుల శాఖా మంత్రి సురేశ్ ప్రభుకు కేంద్ర ప్రభుత్వం అదనపు బాధ్యతల్ని అప్పగించింది. రాష్ట్ర విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ తెదేపా అధిష్ఠానం ఆదేశం మేరకు పౌరవిమానయాన శాఖ మంత్రి పదవికి అశోక్‌గజపతిరాజు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన ఆ స్థానాన్ని సురేశ్ ప్రభుకు అప్పగించాలని ప్రధాని నిర్ణయించారు.

పీఎంవో సూచన మేరకు రాష్ట్రపతి కార్యాలయం శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది.

### రూ. 50కోట్ల రుణాలకు

## పాస్‌పోర్టు వివరాలు తప్పనిసరి



దిల్లీ: బ్యాంకుల నుంచి రూ. 50కోట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకునేవారు పాస్‌పోర్టు వివరాలను ఇవ్వాలంటూ వస్తున్న వార్తలపై మరింత స్పష్టత వచ్చింది. బ్యాంకులు రూ. 50 కోట్ల పైబడి రుణాలు ఇవ్వాలంటే ఆ ఖాతాదారుల పాస్‌పోర్టు వివరాలు తప్పనిసరి అని కేంద్ర ఆర్థికశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. రుణాలు తీసుకుని మోసగాళ్లు విదేశాలకు పారిపోకుండా అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

బాధ్యతాయుతమైన, పారదర్శకమైన బ్యాంకింగ్ వ్యవస్థ కోసం ఇది మరో అడుగు. బ్యాంకుల నుంచి రూ. 50కోట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటే పాస్‌పోర్ట్ వివరాలు తప్పనిసరి. బ్యాంకు మోసాల కేసులను పరిష్కరించేందుకు ఇది చాలా ఉపయోగపడుతుంది అని ఆర్థిక సేవల కార్యదర్శి రాజీవ్‌కుమార్ ట్వీట్ చేశారు. కొత్తగా రూ. 50కోట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకునే వారి నుంచి పాస్‌పోర్టు వివరాలను తీసుకోవాలని బ్యాంకులను ఆదేశించినట్లు తెలిపారు. ఇక ఇప్పటికే అంతమొత్తంలో రుణాలు తీసుకున్న వారి నుంచి 45 రోజుల్లోగా పాస్ పోర్టు వివరాలు తీసుకోవాలని సూచించామన్నారు. ఒకవేళ సదరు ఖాతాదారులు వివరాలు ఇవ్వకపోతే బ్యాంకులు వారిపై చర్యలు తీసుకోవచ్చని తెలిపారు ఇటీవల తరువాయి 2లో

### స్వలాభం కోసం

## పుట్టిన పార్టీ వైకాపా

మంత్రి కళా వెంకట్రావు



విజయవాడ: స్వలాభం కోసం పుట్టిన పార్టీ వైసీపీ అని మంత్రి కళా వెంకట్రావు ఆరోపించారు. బీజేపీని మచ్చిక చేసుకునేందుకు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తరువాయి 2లో




### మహిళల కోటాలో లోకేష్‌కు

## మంత్రి పదవి కట్టబెట్టారు

నిరాశాజనకంగా ఏపీ బడ్జెట్ .. మహిళలకు భద్రత కరువైంది

వైకాపా ఎమ్మెల్యే రోజా



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ నిరాశజనకంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే రోజా తెలిపారు. ఆమె శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చివరి బడ్జెట్‌లోనూ మహిళలకు అన్యాయం చేశారన్నారు. మహిళల అక్రమ రవాణాలో రాష్ట్రం రెండో స్థానంలో ఉందన్నారు. చంద్రబాబు పాలనలో మహిళకు భద్రత కరువైందని ఆరోపించారు. ఎమ్మార్వో వనజాక్షిపై దాడి చేస్తే ఇప్పటి వరకు శిక్షల్లేవన్నారు.

సీఎం నియోజక వర్గంలో మహిళను వివస్త్రను చేసినా పట్టించుకోలేదని ఆమె మండిపడ్డారు. బెల్టు షాపులను దశలవారీగా ఎత్తేస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఏమైందన్నారు. మరో వైపు మహిళల కోటాలో లోకేష్‌కు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. లోకేష్‌ను మంత్రిని చేస్తే.. రాష్ట్రమంతటా ఉద్యోగాలిచ్చినట్లేనా అని ప్రశ్నించారు.

### వడ్డీ రేట్లను పెంచనున్న

## ఆర్‌బీఐ

ఏప్రిల్ 4, 5 తేదీలలో విధాన కమిటీ సమావేశం

ముంబయి: కీలక వడ్డీరేట్లపై గతకొంత కాలంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తటస్థ వైఖరిని కొనసాగిస్తూ వస్తోంది. ఇటీవల ఫిబ్రవరిలో జరిగిన 2017-18 ఆర్థిక సంవత్సరం చివరి ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలోనూ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. అయితే 2018-19 ఆర్థిక సంవత్సరంలో జరగబోయే సమీక్షల్లో వడ్డీ రేటును 0.25శాతం పెంచే అవకాశముందట. ద్రవ్యోల్బణ భయాలు, ద్రవ్యలోటు పెరగడం వల్లే వడ్డీ రేట్లు పెరిగే అవకాశాలున్నాయని కేర్ రేటింగ్స్ అనే సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

చమురు ధరలు, ఇంటి అద్దెలు పెరగడం తదితర కారణాల వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆర్‌బీఐ అంచనా వేస్తోంది. 2018-19 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ద్రవ్యోల్బణం 5.1శాతం నుంచి 5.6శాతం వరకు పెరిగే అవకాశముందని భావిస్తోంది. ఆ తర్వాత తగ్గే సూచనలు కన్పిస్తున్నాయని ఇటీవల జరిగిన సమీక్షలో పేర్కొంది. ఇదే సమయంలో ద్రవ్యలోటు కూడా పెరగడంతో వడ్డీ రేట్లను పెంచక తప్పదని నివేదిక చెబుతోంది. 2018లో రెపో రేటును 0.25శాతం పెంచే అవకాశముంది. ప్రస్తుతం ఇది 6శాతంగా ఉంది అని నివేదిక వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆర్‌బీఐ తొలి ద్వైమాసిక పరపతి విధాన కమిటీ సమావేశాలు ఏప్రిల్ 4-5న జరగనున్నాయి.

### శిరిడికి అర్పణం కోసం
# గోధుములు సేకరణ



గోధుమలు సేకరిస్తున్న దృశ్యం

కొయ్యూరు : వసంతాల సజీవసాయి సమాధి శతాబ్ది ఉత్సవాలు(సెంటినరీ ఫెస్టిపల్స్) సందర్భంగా శిరిడికి అర్పణం కొయ్యూరుకు చెందిన కాకరి బాబురావు(టీచర్) ఆధ్వర్యంలో గోధుములు, సాయి దక్షణ సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ శిరిడిలో జరిగే అతి ముఖ్య మైన ఉత్సవాలలో శ్రీరామనవమి ఒకటన్నారు. 2018లో జరగనున్న ఈ ఉత్సవం రోజున మీరు సమర్పించే గోధుములు శిరిడికి చేరబోతున్నాయన్నారు. వీటితో పాటు రూ.251 సాయి దక్షణతో పాటు గోధుములు సాయికి అర్పించవచ్చునన్నారు.

### రెండు ఆటోల ఢీ..
# ఏడుగురికి తీవ్రగాయాలు

విజయనగరం : విజయనగరం జిల్లాలోని బొబ్బిలి నియోజక వర్గం బొబ్బిలి మండలంలో కోమటిపల్లి వద్ద రాత్రి సమయంలో రెండు ఆటోలు ఢీకొనడంతో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. బొబ్బిలి నుంచి సుభద్ర, కలవరాయిలకు చెందిన ఆటో డ్రైవర్లు ఇంటికి వెళ్లి పోతున్నారు. రెండూ పక్కనే వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ రాజారవీంద్ర ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సిహెచ్‌సికి తరలించారు. జి.సింహాచలం, జి.పైడితల్లి, ఎస్.వేణు, పి.అప్పయ్య, జి.త్రినాధరావు, ఎన్.లచ్చయ్య, కె.మురళి గాయపడ్డారు. సింహాచలం, పైడితల్లి, వేణులకు తలపై బలమైన గాయాలవడంతో విజయనగరం తరలించారు. ఎస్ఐ కేసు దర్యాపు చేస్తున్నారు.

### ఘనంగా తెలుగు యువత అధ్యక్షుడు
# అప్పలనాయుడు పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో టీడీపీ భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, కార్యదర్శి గాడు సన్యాసినాయుడు ఆధ్వ ర్యంలో తెలుగు యువత అధ్యక్షుడు కనకల అప్పల నాయుడు పుట్టిన రోజు వేడుకలు గణంగా జరిగాయి.

అప్పలనాయుడు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. అనంతరం పార్టీ నాయుకులు ఆయనని సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో పెంటపల్లి. యోగి, చురకల. రమణ, దాసరి. వెంకటేష్ , కె.శంకర్ ,కాసారపు. నాగరాజు, జి.పోలి రాజు ,కొక్కిరి అప్పన్న, గిడుతూరి శ్రీనివాసరావు ,వి.దుర్గారావు ,కొక్కిరి అప్పన్న, వి.సత్యారావు. సిరుగుడి సూర్యనారాయణ, వి,కోదండ, అప్పికొండ రాజు ,కొండ్రు శేఖర్ ,కె.కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సి.బీ.ఎం హైస్కూల్ పూర్వ విద్యార్థులసమ్మేళనం



భీమునిపట్నం : స్థానిక సి.బీ.ఎం. హైస్కూల్ 94-95లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్ధుల సుమారు వంద మందితో ఈ సమ్మేళనం జరిగింది. ముందుగా చదవు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. పూర్వ విద్యార్ధులు చదువుకున్న రోజులను జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు.అందరూ కలిసి వారి చదువుకున్న స్కూల్ కి ఏనాబైవేల రూపాయులు విలువ చేసిన ఫర్నిచర్ ని అందజేసారు. ఈ కార్యక్రమం లో చదివిన పూర్వ విద్యార్ధుల నాయ కులు ముత్యాలరావు, చంటిరాజు, నారాయణరాజు, వైస్ చైర్మన్ చందు, ఉపాధ్యాయులు ముక్కామల కామేశ్వరరావు, నరసింగరావు, అప్పటి గుమస్తా పోలయ్య, ప్రిన్స్ పాల్ ,పి.జె. విజయ కుమారి , 94-95 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్ధుల ఆహ్వాన కమిటీ కన్వీనర్ జె. మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హోదా ఇచ్చేవరకు పోరు

**- ఉత్తరాంధ్ర అభివ ృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలి**
**- పార్లమెంట్‌లో గిరిజన యూనివర్శిటీ బిల్లు పెట్టాలి**
**- జీపుజాతాలో గిరిజన సంఘాల జెఎసి రాష్ట్ర ఛైర్మన్ మిడియం**

విజయనగరం : రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, విశాఖకు రైల్వేజోన్ ఇచ్చేవరకు పోరాడుతామని గిరిజన సంఘాల జెఎసి రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ మిడియం బాబూరావు అన్నారు. జిల్లాలో గిరిజన యూనివర్శిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని, అందుకు పార్లమెంట్‌లో బిల్లుపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల సాధనకు చేపట్టిన జీపుజాతా గుమ్మలక్ష్మీపురం నుంచి కురుపాం చేరుకుంది. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం జియ్యమ్మవలస, కొమరాడ, సాలూరు మండలం సన్యాశిరాజుపేటలో జరిగిన సభల్లో బాబూరావు మాట్లాడారు. గిరిజన సమస్యలు పరిష్కారానికి ఈనెల 8న శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో ప్రారంభించిన ఈ జీపుజాతా 45 గిరిజన మండలాలను కలుపుకొని 1500 కిలోమీటర్లు తొమ్మిది రోజులపాటు 45 గిరిజన సంఘాలతో కలిసి నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా బోయ, వాల్మీకి, మత్స్యకారులను ఎస్‌జి జాబితాలో చేర్చొద్దని డిమాండ్ చేశారు. ఇప్పటికే వీటికోసం సంతకాలను సేకరించామని, ఈ నెలాఖరులోగా రాష్ట్రపతికి సమర్పిస్తామని తెలిపారు. గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయకపోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరి కనిపిస్తోందన్నారు.కనీసం బడ్జెట్‌లో కూడా ఇందుకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో 33 తెగలు ఉన్నప్పటికీ వీటికి సవరభాష, కొండ్రు మినహా దేనికీ లిపిలేదన్నారు. గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు జరిగితే గిరిజనులకు వారి భాషలోనే విద్యాబోధన చేయడం ద్వారా విజ్ఞానాన్ని మరింతపెంపొందించేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా తిరుపతి, విశాఖ రెండేసి యూనివర్శిటీలు అద్దెభవనాల్లో ప్రారంభించినప్పటికీ గిరిజన యూనివర్శిటీని మాత్రం కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో 460 గిరిజన గ్రామాలు నాన్ షెడ్యూల్డ్‌లో ఉన్నాయని, 1950 జనవరి 26న కేంద్ర ప్రభుత్వం ఐదో షెడ్యూల్డ్‌లో చేర్చుతామని ప్రకటించినప్పటికీ ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడంతో గిరిజనులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని అన్నారు.

ఎపి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జెఎసి జిల్లా ఛైర్మన్ కోలక లక్ష్మణమూర్తి మాట్లాడుతూ గిరిజనులంతా ఐకమత్యంతో పోరాడి బోయ, వాల్మీకి, మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవు తాయన్నారు. గిరిజన జెఎసి రాష్ట్ర నాయకులు, ఎపి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనర్సయ్య, జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రమేష్, ఉపాధ్యక్షులు అప్పన్నదొర, ఎన్.దాసు, జి.తిరుపతిరావు, ఎం.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు మాట్లాడారు. కురుపాంలో మంతినివలస గ్రామపెద్ద గేదెల నర్సింహులు, సీతారాం, మహిళలు పాల్గొన్నారు. కొమరాడలో గిరిజన సంఘం నాయకులు రామారావు, సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి, పి.సింహాచలం, పువ్వల సుందరం తదితరులు పాల్గొన్నారు.

**ఎస్‌టిలకు తీవ్ర అన్యాయం**

బోయ, వాల్మీకిలను ఎస్‌టిలో చేరిస్తే గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మిడియం బాబూరావు అన్నారు. సాలూరు మండలం సన్యాశిరాజుపేటలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 26 లక్షల మంది గిరిజనులు ఉంటే ఐటిడిఎలకు నిధులు లేక, గిరిజన సమస్యలు పరిష్కారం కాక నేటికి విద్య, వైద్యం, రోడ్లు వంటి వసతులకు నోచుకోవడం లేదని అన్నారు. 40 లక్షలున్న బోయలను ఎస్‌టిల్లో చేర్చితే గిరిజనుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న టిడిపి,వైసిపిలకు బుద్ధి చెప్పేం దుకు గిరిజనులంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. గిరిజన సంఘం నాయకులు కోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యకమ్రంలో జెఎసి సభ్యులు ఎ.సీతయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు డి.ఆనంద్, ఎం.రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.శ్రీను, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేశారు... న్యాయం కావాలి : జిల్లా మంత్రి సుజయ్



విజయనగరం : హెూదాకు మించిన అధిక ప్రయోజనాలను ప్రత్యేక ప్యాకేజీ క్రింద కల్పిస్తామన్న కేంద్రం మోసం చేసిందని రాష్ట్ర భూగర్భ, గనుల శాఖామంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి అరకొర సాయం మాత్రమే చేసిందన్నారు. కేంద్రం ఆంధ్రరాష్ట్రానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర సాయం విషయంలో రాజీపడేది లేదని తేల్చిచెప్పారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బ తీయొద్దని కోరారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వలేమని, ఇకపై ఎవరికీ ఇవ్వబోమని, ప్రత్యేక సాయం చేస్తామని గతంలో కేంద్రం ప్రకటించిందన్నారు. కానీ ఏమీ ఇవ్వలేదన్నారు. పైగా ఇప్పుడు వేరే రాష్ట్రాలకు హెూదా పొడిగించడం దారుణమన్నారు. విభజన వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. తొమ్మిది విశ్వవిద్యాలయాల కోసం 12 నుండి 14వేల కోట్లు విలువ చేసే ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తే వాటిని నెలకొల్పడానికి కేంద్రం ఎలాంటి నిధులను మంజూరు చేయలేదన్నారు. కేంద్రం రాష్ట్రంపై కక్షసాధింపునకు పాల్పడుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే 350 కోట్లు నిధులు రాకుండా బిజెపి నాయకులు అడ్డుకున్నారని ఆరోపించారు. ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీసేలా కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ వ్యవహరించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్వప్రయోజనాల కోసం బిజెపితో లాలూచీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాశ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అశోక్‌గజపతిరాజు కేంద్ర మంత్రి పదవిని తృణప్రాయంగా విడిచిపెట్టడం జరిగిందన్నారు. గతంలో ముఖ్యమంత్రి కావాలనే స్వలాభంకోసం బొత్స సత్య నారాయణ రాష్ట్ర విభజనకు పూర్తిస్థాయిలో సహకారం అందించారన్నారు. బిజెపి గొడుగు క్రిందకు చేరాలని వైసిపి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. వైసిపి నేతలు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెడతామనడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి నేతలు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం కోసం జగన్ ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదని, తమ ఎంపీలు నిరంతరం పార్లమెంట్‌లో రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. బిజెపిని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వైసిపి నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత, పార్వతీపురం శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు, ఐవిపి రాజు, గ్రంథాల సంస్థ ఛైర్మన్ బొద్దల నర్సింగరావు, ఎఎంసి ఛైర్మన్ సైలాడ త్రినాధ్, సాలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.పి.భంజ్‌దేవ్, మాజీ విప్ గద్దె బాబూరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, తెలుగుయువత అధ్యక్షుడు కర్రోతు వెంకటనరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మేక్ ఇన్ ఇండియాలో పెట్టుబడి పెట్టండి

కుదుర్చుకున్నారు. హిందూ మహా సముద్ర ప్రాంతంలో సహకారంపై ఒప్పందం సంతోషదాయకమని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడుతోందని మోదీ వ్యాఖ్యానించారు.

ఇరు దేశాల యువత ఒకరి దేశం గురించి మరొకరు తెలుసుకోవడం అవసరమని, దీని కోసం తాము రెండు ఒప్పందాలను కుదుర్చుకున్నామని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భారీగా పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్‌ను మోదీ ఆహ్వానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య రక్షణ సహకారానికి కీలక ప్రాధాన్యం ఉందన్నారు. ఉగ్రవాదం, రెచ్చగొట్టి, ప్రేరేపించడం వంటి ముప్పులతో పోరాడాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు తెలిపారు.

## మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉంది

అధిగమించి విద్యుత్ మిగులు రాష్ట్రంగా అవతరించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతోన్న పథకాలతో పాటు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన పారిశ్రామిక విధానాన్ని ఆయన వివరించారు. సదస్సు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్కోచ్ వారు అభివృద్ధి పథంలో నడుస్తున్న రాష్ట్రాలన్నింటినీ గుర్తించి అవార్డులు ఇస్తున్నారు. మా ప్రభుత్వం గడిచిన మూడున్నరేళ్లుగా సమ్మిళిత అభివృద్ధి సాధిస్తోంది. దానికి సంబంధించి అందరికీ వివరించాలని నన్ను ఆహ్వానించారు. అందుకే వచ్చా. రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాలను వివరించాను. విద్యుత్ రంగంలో సాధించిన పురోగతి, సోలార్ విద్యుత్‌లో దేశంలోనే నెం.1గా ఉన్న వైనాన్ని వివరించా. నీటిపారుదల శాఖ, మిషన్ కాకతీయ, పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటింటికీ తాగునీరు ఇచ్చే విధానం.. ఇలా అనేక కార్యక్రమాలతో పేద, పెద్దవారిని కలుపుకొని పోయే విధంగా చేపడుతున్న విధానాలపై మాట్లాడాను. పురోగమన పారిశ్రామిక విధానం తీసుకొచ్చి దేశంలోనే ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో అగ్రస్థానంలో నిలిచాం. రాష్ట్రంలోకి వస్తోన్న పరిశ్రమల గురించి, చేపడుతోన్న సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న మంచిని పుస్తక రూపంలో తెస్తే బాగుంటుందని స్కోచ్ వారికి సూచించానని తెలిపారు.

కేసీఆర్ తృతీయ ఫ్రంట్‌పై కేటీఆర్ స్పందన..

స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో కాంగ్రెస్, భాజపాలకు ప్రజలు అనేక అవకాశాలు ఇచ్చినా ఈ రెండు పార్టీలూ ప్రజాకాంక్షల్ని నెరవేర్చడంలో విఫలమయ్యాయని ఇటీవల సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ.. దేశంలో ఉన్నది రెండు పార్టీల వ్యవస్థ కాదు. రెండు పార్టీల మధ్య పోరాటం అంతకన్నా కాదు. బహుళ పార్టీల వ్యవస్థ, ప్రాంతీయ పార్టీలు చాలా బలంగా ఉన్న మన దేశంలో గమనిస్తే రాబోయే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో ఏ ఒక్క పార్టీకీ పూర్తిస్థాయి మెజార్టీ రాదనేది అంతా రాజకీయంగా భావిస్తున్నారు. భాజపాను చూసినా, కాంగ్రెస్‌ను చూసినా రెండూ పూర్తి మెజార్టీ సాధించే పరిస్థితుల్లో లేవు. దేశంలో కేంద్రంలో కేంద్రీకృతమైన పెత్తనాన్ని ప్రశ్నించేవిధంగా, ఫెడరల్ వ్యవస్థకు ప్రతిబింబంగా ఓ కొత్త ప్రత్యామ్నయం వస్తే మంచిదనే ఉద్దేశంతో ఓ చర్చకు సీఎం శ్రీకారం చుట్టారు. రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయి, ఏ రకంగా ఈ కూటమి రూపుదిద్దుకుంటుందో చూడాలి. దిల్లీలో కేంద్రీకృతమైన పెత్తనాలు, అధికారాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. కేవలం ఉపాధి హామీ కూలీల డబ్బులు కూడా దిల్లీలో వేస్తే గ్రామాల్లో తీసుకొనే పరిస్థితి ఎందుకు ఉండాలనేదానిపై కేసీఆర్ ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో కేంద్రానికి పనేంటని ప్రశ్నించారు. రాష్ట్రాలు బాగుంటే దేశం బాగుంటుంది. మొత్తం అధికారాలు కేంద్రీకృతం అయితే దేశానికి అపారమైన నష్టం జరుగుతుంది కాబట్టే ఒక కొత్త చర్చకు లేవనెత్తారు. భవిష్యత్తులో మంచి పరిణామాలకు దారితీస్తుందని విశ్వసిస్తున్నాను అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

మా పరిస్థితే ఆంధ్రా మిత్రులకు ఎదురైంది

కేంద్రం నుంచి ఈ మూడున్నరేళ్లలో ఒక్క పైసా కూడా అదనంగా తెలంగాణకు రాలేదు. విభజన చట్టంలో చెప్పిన విధంగా ఒక్క ఇనిస్టిట్యూట్‌ను కూడా ఇవ్వలేదు. ఏపీకైనా కొన్ని ఇచ్చారు. తెలంగాణకు మాత్రం ఒక్కటైనా ఇవ్వలేదు. ఒక్క కొత్త సంస్థా రాలేదు. మా దగ్గర లెక్కలతో సహా ఉన్నాయి. గతంలో ఎన్నోసార్లు నివేదించాం. ప్రధానితో పాటు అనేకమంది మంత్రులను కలిసి విన్నవించాం. మార్పులేదు. మాకెదురైన అనుభవమే ఆంధ్రామిత్రులకు కూడా ఎదురైనట్టుంది. అందుకే వారు బయటకు వచ్చారు. నిజంగా చెప్పాలంటే.. ఎన్డీయేకు ఆ కూటమిలో ఎవరూ మిగలలేదు. చంద్రబాబు బయటకు వచ్చాక శివసేన వైదొలిగన తర్వాత ఎవరూ లేరు. బలహీన పడ్డ అకాళీదళ్ , భాజపా తప్ప ఎన్డీయేలో ఎవరూ లేరు. అందువల్ల కేంద్రం పునరాలోచించుకోవాలి. కూటమి నుంచి ఎందుకు వెళ్లిపోతున్నారో ఆలోచించాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## కేంద్రం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

ఆయన సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తాము పోరాటం చేస్తున్నామని.. తాము ఓ పక్క ప్రజల కోసం పోరాడుతుంటే వైకాపా నేతలు భాజపా నేతల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వైకాపాకు రాజకీయ లబ్ధి, కేసుల మాఫీపైనే శ్రద్ధ ఉందని విమర్శించారు. వారు తమ రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రాన్ని తాకట్టుపెడుతున్నారని మండిపడ్డారు.

తాను ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీని కలిసినప్పుడు ఏపీ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినా, దాన్ని వెంటనే అమలు చేయలేదని.. చాలా ఆలస్యం అయిపోయింది కాబట్టి ఇప్పుడు ఇక ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరినట్లు వెల్లడించారు. ఆర్థిక లోటుపై కేంద్రం చెప్పే లెక్కలు కాదని.. కాగ్, నీతి ఆయోగ్, ఆర్‌బీఐ తదితర సంస్థలు ఆర్థిక లోటు రూ.14వేల కోట్లు ఉందని చెప్పాయని తెలిపారు. కానీ, కేంద్రం రూ.138 కోట్లు కంటే ఎక్కువ ఉండదని చెప్పడం సమజసంగా లేదన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనూ వైసీపీ పార్లమెంట్‌లో నాటకాలాడిందన్నారు. వాళ్లు ఎప్పుడూ చిత్తశుద్ధిగా పనిచేయలేదు. జగన్ తన కేసుల గురించే పనిచేస్తున్నారు.. వైకాపాకు ఏపీపై ఎలాంటి ప్రేమా లేదని.. కేవలం రాజకీయ లబ్ధి, స్వలబ్ధి కోసమే పనిచేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ .. మేము అవిశ్వాస తీర్మానం పెడతాం మీరు వస్తారా అని వైకాపా వాళ్లు అడుగుతున్నారని.. ముద్దాయిలతో కలిసి ఎవరైనా వస్తారా అంటూ ప్రశ్నించారు. వీళ్లు అసలు కాంగ్రెస్ వారితో మాట్లాడారా? ఇస్తే ప్రత్యేక హోదా భాజపానే ఇవ్వాలి అనే వాళ్లతో కాంగ్రెస్ కలిసి వస్తుందా? అంటూ యనమల ప్రశ్నించారు.

స్వలాభం కోసం పుట్టిన పార్టీ ..

మొదటి నుంచి స్వలాభం కోసం పుట్టిన పార్టీ వైకాపా అని మంత్రి కళా వెంకట్రావు విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓ ముఖ్యమంత్రి నీడలో ధనాన్ని దోచుకున్నారన్నారు. వారిపై ఉన్న కేసుల మాఫీ కోసం యత్నిస్తున్నారే తప్ప రాష్ట్ర సమస్యల కోసం ఎక్కడా చిత్తశుద్ధితో వ్యవహరించట్లేదన్నారు. 5 కోట్లు మంది ప్రయోజనాల కోసం తాము యత్నిస్తుంటే.. వాళ్లకి మాత్రం అధికార కూటమిలో ఎలా చేరుదామా అన్న తాపత్రయమే కన్పిస్తోందన్నారు. ఏ1, ఏ2లు తాము దోచుకున్న ధనాన్ని కాపాడుకునేందుకు పార్టీని ఉపయోగించుకుంటున్నారని తాజా ఘటనలతో మరోసారి రుజువైందని చెప్పారు. ఇటీవల ఈడీ నుంచి రూ.34 కోట్లు తిరిగి వెనక్కి తెచ్చుకోగలిగారని దీని బట్టే వారు దేని కోసం శ్రమిస్తున్నారో తెలుస్తోందన్నారు.

## వ్యాపారులకు జీఎస్‌టీ శుభవార్త

చేస్తామని పేర్కొన్నారు. జూన్ ఒకటికల్లా అన్ని రాష్ట్రాలకూ విస్తరిస్తామన్నారు. సరళమైన జీఎస్‌టీ రిటర్న్ ఫారాన్ని రూపొందించడంపై ఈ సమావేశంలో నిర్ణయం జరగలేదు. దీనికోసం సుశీల్ మోదీ నేతృత్వంలో ఓ మినిస్టీరియల్ ప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. ఎగవేతలను నిరోధించడంతోపాటు ఒక పేజీలోనే ఈ ఫారం ఉండేవిధంగా రూపొందించాలని ప్రతిపాదించారు. ఎగుమతిదారులకు పన్ను మినహాయింపులను కూడా సెప్టెంబరు వరకు పొడిగించారు.

## రూ. 50కోట్ల రుణాలకు పాస్‌పోర్టు వివరాలు తప్పనిసరి

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ. 12వేల కోట్ల భారీ కుంభకోణం వెలుగుచూసిన విషయం తెలిసిందే. ఈ స్కాంలో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన బంధువు మెహుల్ ఛౌక్సీ దేశం విడిచి వెళ్లిపోయారు. అంతకుముందు విజయ్ మాల్యా, జతిన్ మోహతా తదితరులు కూడా బ్యాంకులను మోసగించి విదేశాలకు పారిపోయిన విషయం తెలిసిందే. ఇలాంటి వారికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే అధిక మొత్తంలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునేవారి పట్ల నిఘా ఉంచాలని చూస్తోంది. అలాంటి వారి నుంచి పాస్‌పోర్టు వివరాలు ముందుగానే తీసుకుంటే వారు దేశం విడిచి వెళ్లకుండా ఆపొచ్చని భావిస్తోంది. ఇదిలా ఉండగా.. బ్యాంకు మోసాల నేపథ్యంలో తీసుకొచ్చిన ఫ్యుగిటివ్ ఎకనమిక్ అఫెండర్స్ బిల్లుకు గతవారం కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే నీరవ్ మోదీలా దేశం విడిచి వెళ్లిపోయిన వారి నుంచి బకాయిలు వసూలు చేసుకునేందుకు వారి ఆస్తులను వీలైనంత వెంటనే విక్రయించే అవకాశం బ్యాంకులకు ఉంటుంది. రూ. 100కోట్ల పైబడి రుణాలు తీసుకుని తిరిగి చెల్లించని వారికి కూడా ఈ చట్టం వర్తిస్తుంది.

## స్వలాభం కోసం పుట్టిన పార్టీ వైకాపా

యత్నిస్తున్నారని, ప్రజాప్రయోజనాల కోసం వైసీపీ పోరాడటం లేదని ఆయన విమర్శించారు. జగన్ ఆస్తుల కేసులో... ఈడీ అటాచ్‌చేసిన ఆస్తులను విడుదల చేయించుకున్నారని, కేసుల మాఫీకి వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు ప్రజలకు తెలుసన్నారు. వైసీపీ నేతలకు ప్రజలే బుద్ధి చెప్తారని కళా వెంకట్రావు హెచ్చరించారు.

# సిటిజెన్స్ ఫీడ్ బ్యాక్‌లో దేశంలోనే ప్రథమ స్థానం

**నేటితో ముగియనున్న స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్**
**సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో పాల్గొన్న 1.60 లక్షల మంది సిటిజన్లు**
**ప్రజలను చైతన్యవంతం చేయడంలో స్వచ్ఛ అంబాసిడర్లు కీలకం**
**విశాఖవాసులకు, జివిఎంసికి కృతజ్ఞతాభివందనాలు**
**స్వచ్ఛ విశాఖలో ప్రథమ స్థానం లక్ష్యంగా కార్యక్రమాలు**
**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**




విశాఖపట్నం: స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 లో జివిఎంసి పరిధిలోని సిటిజెన్స్ పాల్గొన్న ఫీడ్ బ్యాక్‌లో ప్రథమ స్థానంలో ఉన్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఆర్కే బీచ్‌లో స్వచ్ఛ అంబాసిడర్స్ నిర్వహించిన మెగా వాక్ సందర్భంగా శనివారం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్క ఫీడ్ బ్యాక్‌లోనే కాకుండా అందరు స్వచ్ఛ అంబాసిడర్స్, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికుల శ్రమతో రోజువారి పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో ముందంజలో ఉన్నట్లు వివరించారు. 2017లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మూడవ స్థానం పొందామని, 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అన్ని నిబంధనలు, కార్యక్రమాల అమలుతో ప్రథమస్థానం వైపు పురోగమిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. స్వచ్ఛ అంబాసిడర్లు అసోసియేషన్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్ కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది నగరాన్ని స్వచ్ఛ నగరంగాతీర్చిదిద్దడానికి నిర్వహిస్తున్న కార్యక్రమాలు, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ వివరాలను వెల్లడించారు. మార్చి 10వ తేదీ అర్ధరాత్రితో సిటిజెన్ ఫీడ్ బ్యాక్ ముగుస్తుందని ఈ సందర్భంగా విశాఖవాసులకు, జివిఎంసికి స్వచ్ఛ సర్వేక్షన్ 2018ను విజయవంతం చేసినందుకు అభినందించడానికి " మెగా వాక్" ఏర్పాటు చేసినట్లు వివరించారు.

కార్యక్రమంలో స్వచ్ఛ అంబాసిడర్లు డా॥ షిరీన్ రెహమాన్, వి.వి.రమణమూర్తి, శర్మ, పి.ఎల్.కె.మూర్తి, జి.జె.వల్సరాజ్, డా॥ జి.ఎస్.ఎన్.రాజు, సిఎంఓహెచ్ డా॥ ఎ.హేమంత్, జోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, బి. చిట్టిబాబు, ఎఎంఓహెచ్‌లు డా॥ సుధాకర్, డా॥ లక్ష్మితులసి, ఎయు రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు, నూతనంగా స్వచ్ఛ అంబాసిడర్‌గా నియామకం పొందిన టి.ఎస్.ఆర్.ప్రసాద్, ఆడారి కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొలుత మెగా వాక్‌ను జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛ అంబాసిడర్లు కమిషనర్ హరినారాయణన్‌ను సన్మానించారు.

# అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా విజయవంతం




భీమునిపట్నంః తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు అవంతి గ్రూప్ కాలేజీలు ఆద్వర్యంలో ఉద్యోగ కల్పన లో బాగంగా టెన్త్, ఇంటర్, డిగ్రీ, పి.జి ,డిప్లొమా, ఇంజినీరింగ్, ఫార్మసీ ,పాసైన నిరుద్యోగ యువతీయువకుల అవంతీ ఇంజినీరింగ్ కళాశాల లో మెగా జాబ్ మేళా కు నిరుద్యోగ యువతీయువకులు అధిక సంఖ్య లో పాలుగున్నారు.

ఈ సందర్భం గా అవంతీ గ్రూప్ కళాశాల ఛైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో ముందుచుటకు జాతీయ అంతర్జాతీయ సంస్థల స్థాపనకు క్రియా మోటర్స్ వంటి అగ్రగామి సంస్థల స్థాపనకు కృషి చేస్తూ తద్వారా ప్రతీ విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉద్యోగకవసాలను తెలుపుతూ ఇక్కడ వున్న ప్రతీ ఒక్కరు ఉద్యోగం వచ్చే వరకు అర్హత కలిగిన ప్రతీ కంపినిఇంటర్వ్యూ కి హాజరుకావాలని తెలియజేశారు.ఉద్యోగం కలిగిన ప్రతీ వ్యక్తి బవిష్యత్ లో పారిశ్రామిక వేత్త గా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి ఆర్ ఎస్,డి,పి ఎ ఎన్ రాజు నెల్లిమర్ల శాసనసభ్యులు పతివాడ. నారాయణస్వామి, జిల్లా రాష్ట్ర నైపుణ్యాధికారి సాయి శ్రీనివాస్,ఇంటర్వ్యూ లో 28 కంపినీలకి ఎంపికైన వారికి అవంతీ గ్రూప్ కళాశాల ఛైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కాల్ లెటర్స్ అందజేశారు.

## శాంతియుతంగా ధర్నా చేస్తుంటే

# అరెస్టులు.. జైళ్లా?

**విశాఖ నగర కాంగ్రెస్ సభ్యుల నిరసన**



విశాఖపట్నం : ప్రత్యేక హోదా కోసం అరెస్టు అయిన నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ గోపాల్‌రెడ్డి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి సారథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో గత మూడు రోజులుగా ఆందోళన నిర్వహించి ఆఖరి రోజు చలో పార్లమెంట్‌లో భాగంగా పార్లమెంట్ స్ట్రీట్‌లో వెళ్తున్నప్పుడు ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి రెండు బస్సులలో నాయకులను, కార్యకర్తలను తరలించగా మూడో బస్సులో కూడా నాయకులను, కార్యకర్తలను తరలిస్తున్నప్పుడు విశాఖ నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కె.గోపాల్‌రెడ్డి అరెస్టు చేయవద్దంటూ ప్రత్యేక హోదా కావాలంటూ నినాదంతో రహదారిపై బస్సుకు అడ్డంగా పడి బస్సు కదలకుండా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేసి మందిర్‌మార్గ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో నగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వేగి వెంకటేష్, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు భగత్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్ రామారావు, యండాడ ప్రాంత నాయకుడు ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# సి.ఎం కు మత్స్యకారుల కృతజ్ఞతలు



భీమునిపట్నంః మత్స్యకారులకు న్యాయం చేసినందుకు సి.ఎం.కు కృతజ్ఞత తెలిపుతున్నామని స్థానిక డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ళు దాటిన మత్స్యకారులకు పెన్షన్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా పెన్షన్ ఇచ్చినందుకు సి.ఎం చంద్రబాబు, మంత్రులుగంటా శ్రీనివాసరావు, కొల్లు రవీంద్ర లకు, అదేవిధంగా ఎమ్మెల్యే వాసుపిల్లి గణేష్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు మత్స్యకారులు తరుపున చెప్పారు. పెన్షన్ వలన వారికి జీవనాధారంగా ఉంటుందని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలోమత్స్యకారులు దాసరి.వెంకటేష్ ,చురకల రమణ ,వి.దుర్గారావు ,కాసారపు .నాగరాజు, కొక్కిరి అప్పన్న, వి.సత్యారావు, వాసుపిల్లి గరగయ్య, వాసుపిల్లి రాజు, కాసరపు నాగరాజు, బడే చిన్నారావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి అనుమతి లేకుండా

# ఏ పనీ చేయరాదు

- ధర్మకర్తల మండలితో సమావేశం
- ఎమ్మెల్యే వాసుపల్లి హెచ్చరిక



విశాఖపట్నంః విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధీనంలో ఉన్న ధర్మకర్తల మండలి సభ్యులు మరియు అధికారులుతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మకర్తల మండలి సభ్యులు అనుమతి లేకుండా ఆలయ అధికారులు ఏ పని చేయడానికి వీలు లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు ముక్తి రామకృష్ణ, మజ్జి వెంకట సత్యన్నారాయణ, 15వవార్డు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -2 లో మూడవ ర్యాంక్ సాధించిన మహబూబ్ వలి కి సన్మానం ....

కంచరపాలెం : ఇటివలే విడుదల చేసిన గ్రూప్ -2 లో మూడవ ర్యాంక్ సాధించిన 40 వ మర్రిపాలెం మస్జిద్ వీధి ప్రాంతానికి చెందిన షేక్ .మహబూబ్ వలి కి బిజేపి ఉత్తర నియోజక వర్గం కన్వీనర్ డాక్టర్ సోమయాజులు సన్మానించారు . ఈమేరకు బిజేపి 40 వ వార్డు అద్యక్షుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో మర్రిపాలెం వద్ద శనివారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గున్న ఆయన ఈసందర్భంగా మాట్లడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి సర్బత్ బండి నడుపుతూ ఐ .టి.ఐ లో ఉతీర్ణత సాదించి ఎపి .ఎస్ .ఆర్టీసీ లో శ్రామిక్ గా ఎంపికై ఏయూ లో దూర విద్య ద్వార డిగ్రీ పూర్తి చేసి అనంతరం 2014 ఏపిపి ఎస్సి గ్రూప్ -3 పరీక్షలో ఉతీర్ణత సాదించి ఒపెన్ క్యేటగిరి లో పంచాయితి కార్యదర్శిగా ఎంపికై ఇటివలే నిర్వహించిన గ్రూప్ -2 పరీక్షలో మూడవ ర్యాంక్ సాధించి చేనేత జౌళి శాఖ లో సహయ అబివృద్ధి అధికారిగా ఎంపికవ్వడం గర్వించ దగ్గ విషయమన్నారు.

## *18న భువనేశ్వరీ దేవీ అమ్మవారికి అల్లిపత్రితో అధివాసము*

విశాఖపట్నం : శ్రీ భువనేశ్వరీ ఆరాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో యాతపాలెం గ్రామం ఆరిపాక పంచాయితీలో గల భువనేశ్వరీదేవి ఆరాధన పీఠంలో అమ్మవారికి ఈ నెల 18న అల్లి పత్రితో 88వ అధివాసమును అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకులు ఓంకార ఋషి తెలిపారు. అల్లి పత్రి చెట్టు వర్షాకాలంలో చెట్టంతా నీలవర్ణమైన పుష్పములు పూసి, రుచిగా ఉంటాయని దీని ఆకులు, వేరు వగరుగా ఉంటాయని తెలిపారు. దీని కషాయం తాగితే శరీరానికి ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. పూజకు విచ్చేసే భక్తులు అల్లి పత్రిని తీసుకొని పసుపు, కుంకుమ, ఫలాలు, పంచామృతాలు, తీసుకొని అమ్మవారికి పూజలు నిర్వహించాలని ఇది 88వ అధివాసమని ఓంకార ఋషి తెలిపారు. ఈ సందర్భంగా ఓంకార ఋషి భక్తులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# *గీతం వేదికగా 13, 14 తేదీలలో గుసాక్ కార్నివాల్*

**16 వేల మంది విద్యార్థులతో సమ్మేళనం**




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా మార్చి 13, 14 తేదీలలో జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవాన్ని విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరబద్రం, సహాయ డైరక్టర& డాక్టర్ ఎన్‌విఎస్ వేణుగోపాల్ తెలియజేశారు. విద్యార్థులలో నూతన ఆలోచనలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సైన్స్ యాక్టివిటీ సెంటర్ (గుసాక్) ఆధ్వర్యంలో జరగనున్న ఈ యువ సమ్మేళనానికి 16 వేల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. గీతం దొండపర్తి సిటీ సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్నివాల్ కార్యనిర్వాహక వర్గంతో కలిసి ఆయన వివరాలను తెలియజేశారు.

గుసాక్ కార్నివాల్‌లో భాగంగా ఆరు వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. 'బ్లాక్ చెయిన్ టెక్నాలజీ' పై టెక్ మహీంద్రా సంస్థతో కలిసి నిర్వహిస్తున్న వర్క్‌షాప్ ఇంజనీరింగ్ యువతకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలనుకునే యువత కోసం 'ఎంటర్‌ప్రెన్యూర్' వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. 'ఇ-వెహికల్ డిజైన్' పేరిట జరిగే వర్క్‌షాప్‌లో విద్యార్థులకు పర్యావరణ హితవాహనాల డిజైనింగ్ పై నిపుణుల సూచనలు, సలహాలు ఉంటాయన్నారు. 'యుబెట్ స్కిల్ లాంఛర్' వర్క్‌షాప్‌లో ఛాట్‌బాట్‌పై పని చేయగల సామర్థ్యాన్ని నిపుణులు తెలియజేస్తారని తెలిపారు. వీటితో పాటు భావ వ్యక్తీకరణ, బహిరంగ సభలో ఆకట్టుకునే ప్రసంగం చేయడంపై ప్రముఖ భాషా నిపుణురాలు తేజస్విని పగడాలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వీటితో పాటు కోడింగ్ పై పోటీలు, నమూనా సాంకేతిక ప్రదర్శన, గ్రాండ్ ఐడియా ఛాంపియన్‌షిప్, వాటర్ రాకెటర్, ఫోటోగ్రఫీ, వర్క్‌షాప్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు.

గుసాక్ కార్నివాల్‌లో పాల్గొనగోరే వారు ఇంజనీరింగ్ ఇతర కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు నిర్వాహక కమిటి సభ్యులు వినీత్ 9440939945 సంప్రదించాలని సూచించారు.

# జర్నలిస్టుల సమస్యలు అసెంబ్లీలో చర్చించాలి

**ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, గణబాబును కలిసిన జర్నలిస్టులు**



విశాఖ సిటీః రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో చర్చించాలంటూ విశాఖలో జర్నలిస్టులు ఎమ్మెల్యేలను కలిశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోషియేషన్ ఆధ్వర్యంలోజర్నలిస్టులు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజును కలిశారు. బడ్జెట్ లో జర్నలిస్టులకు నిధులు కేటాయించని అంశాన్ని ప్రస్తాంచారు. అలాగే ఎన్నికల సమయంలోసీఎం చేసిన హామీ మేరకు జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించలేదన్న విషయాన్ని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే గణబాబు సానుకూలంగా స్పదించింది. తన నియోజక వర్గం పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హౌసింగ్ స్కీం ద్వారా ఇళ్లను కేటాయిస్తానన్నారు. దీనిపై ఇప్పటికే హౌసింగ్ కోసం మల్కాపురం సమీపంలో స్థల సేకరణ చేసినట్టు చెప్పారు.

అదే రీతిన బిజెపీ శాసనసభా పక్షనేత విష్ణుకుమార్ రాజు వద్ద కూడా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై ఏపీయూడబ్ల్యూజె ప్రతినిధులు చర్చించడం జరిగింది. 2005 లో జర్నలిస్టులకు తిమ్మాపురం వద్ద కేటాయించిన ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ లో జాప్యం జరిగిందన్న విషయాన్ని చర్చించారు. దీనిపై విష్ణు కుమార్ స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తానన్నారు. ఏపీయూడబ్ల్యూజె నగర అద్యక్షులు రావులవలస రామచంద్రరావు ఆధ్వర్యంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్. ఉపాద్యక్షులు శ్రీరాములు, గంట్ల ప్రసాద్, మెట్ట క్రిష్ణా రావు, కోశాధికారి కిల్లి ప్రకాశరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అశోక్, తెంటు శ్రీను, కమాలుద్దీన్, కొల్లి శంకర్రావు, తిరుపతిరావు తదితరులు ఎమ్మెల్యేలను కలిసినవారిలో ఉన్నారు.




# నూతన మార్కెటింగ్ అవకాశాలపై జిఎస్‌బి సదస్సు



సాగర్‌నగర్ : నూతన మార్కెటింగ్ అవకాశాలు, సేవలు, ఎదురవుతున్న సవాళ్ళు అనే అంశం పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయస్త్రం అంతర్జాతీయ వాణిజ్య విద్యా విభాగం (జిఎస్‌ఐబి) ఆధ్వర్యంలో శనివారం జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. జిఎస్‌ఐబి జాయింట్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.కె.నారాయణన్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ మేనేజర్ ప్రతిభా బోపన్న ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ ఆర్థిక రంగంలో ప్రైవేటు బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థ ఇతరత్రా ఆర్థిక లావాదేవీలు గల సంస్థల ఏర్పాటు వల్ల వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి వస్తోందన్నారు. ఖాతాదారుల విశ్వాసం ప్రధానంగా ఆర్థిక సంస్థల మనుగడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీరావత్, ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం వర్క్‌షాప్ ప్రాధాన్యతను తెలియజేశారు.




**శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం...**
**సింహాచలం... విశాఖపట్నం జిల్లా**
**ఆర్.సి.నెం.సి3/01/2018, తేది.10.03.2018.**
**Phone: 2764949, Cell No.9959446669**
**బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ స్వామి వారి దేవస్థానంనకు సంబంధించి సర్వే నెం.13లోని సుమారు ఎ॥16.00 సెం॥ల విస్తీర్ణము గల తోట ఫలసాయం, సర్వే నెం.13లోని సుమారు ఎ॥5.00సెం॥ల విస్తీర్ణము గల చెరువుగట్టుపైన జీడి, మామిడి ఫలసాయాన్ని మొత్తం ఎ॥21.00సెం॥ల విస్తీర్ణము గల తోటల ఫలసాయాన్ని 2018 ఫిబ్రవరి నుండి 2019 సీజన్ (అనగా తేది.30.06.2019) సీజన్ వరకు, సర్వే నెం.275లోని తోట నెం.41 మరియు 43 మొత్తం విస్తీర్ణం ఎ॥3.55సెం॥ల జీడిఫలసాయాన్ని, సర్వే నెం.275లోని తోట నెం.46లో ఎ॥2.39సెం॥, సర్వే నెం.256/2 257/4 తోట నెం.19లో ఎ॥2.30సెం॥లు, సర్వే నెం.221/4 ఎ॥1.99సెం॥ మొత్తం ఎ॥6.68సెం॥ల జీడిఫలసాయాన్ని,పెదలోవ యందు సుమారు ఎ॥4.44సెం॥ల విస్తీర్ణము గల జీడి, మామిడి తోటల ఫలసాయాన్ని, సర్వే నెం.275లోని ఎ॥10.00సెం॥ జీడి ఫలసాయాన్ని, సర్వే నెం.24లోని ఎ॥2.22సెం॥ల, సర్వే నెం.242లోని ఎ॥0.76సెం॥లు, సర్వే నెం.240లోని ఎ॥2.01సెం॥ మొత్తం ఎ॥4.99సెం॥ల జీడి ఫలసాయాన్ని, కొండపైన జారుపనుకుల లోవ యందు సుమారు ఎ॥12.00సెం॥ల ఫలసాయాన్ని, కొండదిగువ దేవస్థానమునకు చెందిన వివిధ ప్రదేశములలో గల కొబ్బరి, మామిడి, కుంకుడు ఫలసాయాన్ని, వేపగుంట సర్వే నెం.211/5లోని ఎ॥1.80సెం॥ గొడవర్తి నారాయణచార్యులు గట్టుపై గల తోటల ఫలసాయాన్ని, సర్వే నెం.275లోని దుర్గానగర్‌నందు గల ఎ॥10.00సెం॥ల జీడి ఫలసాయాన్ని మరియు పెదముషిడివాడ సర్వే నెం.211లోని ఎ॥9.99సెం॥ల వ్యవసాయ భూమిని మరియు శ్రీ స్వామి వారికి చెందిన అడవివరం సర్వే నెం.275లోని జీలుగులోవ నందు సుమారు ఎ॥43.63సెం॥ విస్తీర్ణంలో 5 విడివిడి ప్రతులుగానున్న తోటల జీడిఫలసాయాన్ని మార్చి 2018 సీజను నుండి తేది.30.06.2020 వరకు మూడు సం॥ల కాలపరిమితికి అనుభవించు లైసెన్సు హక్కునకు తే.24.03.2018 దిన ఉదయం గం॥11.00ల నుండి కొండదిగువ విజయరామరాజు కళ్యాణమండపము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

సం/- కె.రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి

# విజయభాను
## సంపాదకీయం

## భద్రతా సూత్రాలు పాటించాలి

బాలల భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా ధరంపూర్ దుర్ఘటన సూచిస్తున్నది. మన దేశంలో ప్రతి రోజు 43 మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారనేది దిగ్భ్రాంతికరమైన విషయం. పిల్లల భద్రతకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను మన దేశంలో పాటించడమే లేదు. పిల్లలను బడికి, ఇంటికి సురక్షితంగా తరలించే విషయమై కఠిన నిబంధనలను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలె. పాఠశాల బస్సులు, డ్రైవర్లకు సంబంధించి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలె. ఎక్కడ ప్రమాదాలకు అవకాశం ఉన్నదో గుర్తించి చర్యలు తీసుకోవాలె. తల్లిదండ్రులకు కూడా భద్రతా సూత్రాలను బోధించి చైతన్యపరుచాలె. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లా మీనాపూర్‌లో కారు ఢీకొని తొమ్మిదిమంది బడిపిల్లలు మరణించడం అత్యంత దారుణం. ఈ దుర్ఘటనలో మరో పన్నెండు మంది పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మొత్తం ఉదంతం రాజకీయవ్యవస్థ ఎంత మొద్దుబారిపోయి ఉన్నదో వెల్లడిస్తున్నది. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని దవాఖానకు తరలించడం వాహనం నడిపేవారి బాధ్యత. కానీ వాహనాన్ని నడుపుతున్న బీజేపీ నేత మనోజ్ బైతా ప్రమాదం సృష్టించిన బీభత్సాన్ని పట్టించుకోకుండా వెళ్ళిపోయాడు. బడిపిల్లలు ఉండేచోట వాహనాన్ని జాగ్రత్తగా నడుపాలనే కనీస అవగాహన ఉన్నా ఈ ప్రమాదం జరుగకపోయేది. ఈ ఉదంతంలో బీహార్ ప్రభు త్వం, బీజేపీ నాయకత్వం వ్యవహరించిన తీరు కూడా బాధ్యతారహితంగా ఉన్నది. తమ పార్టీ నాయకుడే ప్రమాదకారకుడని మొదటే అంగీకరించి చర్య తీసుకుంటే హుందాగా ఉండేది. కానీ మొదట్లో ప్రమాదకారకులు ఎవరో తెలువలేదు. వాహనంపై ఉన్న బీజేపీ గుర్తు మూలంగా ఆ పార్టీ నాయకుడనేది మొదట వెల్లడైంది. ఆ తరువాత ఆ వాహనం యజమాని మనోజ్ బైతా అనేది వెల్లడైంది. అయినా అతడిని పోలీసులు అరెస్టు చేయలేదు. బీజేపీ నాయకులు బైతా తమ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని బుకాయించారు. బైతా వాహనంలో ఉన్నాడా లేడా అనే సందిగ్ధం నెలకొన్నది. కానీ సీసీటీవీ దృశ్యాల ఆధారంగా బైతా స్వయంగా వాహనం నడుపుతున్నాడని వెల్లడైంది. ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా మారుతుండటంతో బీజేపీ నాయకులు బైతా ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించక తప్పలేదు. బైతా స్వయంగా వచ్చి లొంగిపోయే వరకు పోలీసులు అతడిని అరెస్టు చేయనే లేదు. బైతా వాహనం నడుపుతున్నప్పుడు మద్యం సేవించి ఉన్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీహార్‌లో మద్య నిషేధం అమలులో ఉన్నందున ఈ ఆరోపణలకు మరింత ప్రాధా న్యం ఏర్పడ్డది. బీహార్‌లో జేడీయూ- బీజేపీ కూటమి అధికారంలో ఉన్నందున బైతాను పోలీసులు వెంటనే అరెస్టు చేయలేదనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది. ధరంపూర్‌లో జరిగిన ప్రమాదానికి అధికార యంత్రాంగం కూడా బాధ్యత వహించక తప్పదు. ఈ సర్కారు బడి 77వ నెంబరు జాతీయ రహదారికి యాభై మీటర్ల దూరంలోనే ఉన్నది. పిల్లలు ప్రతిరోజు బడికి వెళ్ళిరావాలంటే, ఈ రహదారి దాటాల్సిందే. దగ్గర్లోనే అతివేగంగా వాహనాలు తిరుగాడుతుంటాయి. బడిని అక్కడి నుంచి వేరే చోటికి మార్చాలని పేద తల్లిదండ్రులు ఎంతో కాలంగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కానీ అధికార యంత్రాంగం పట్టించుకో లేదు. ఏదో ఒక రోజున ఘోర ప్రమాదం జరుగవచ్చునని తల్లిదండ్రులు భయపడుతూనే ఉన్నారు. ఇప్పుడు ఆ ఘోరం జరిగిపోయింది. అందుకే ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు ఆగ్రహంతో జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకున్నారు. ప్రమాదంలో పిల్లలు మరణించిన వెంటనే ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి నాలుగేసి లక్షల రూపాయల పరిహారాన్ని ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. కానీ ప్రభుత్వ యంత్రాంగం ముందే తల్లిదండ్రుల విజ్ఞప్తిని ఆమోదించి, బడిని వేరేచోటికి తరలించినట్టయితే పిల్లల ప్రాణాలు పోకపోయేవి. ఎంతో ఒత్తిడి వస్తే తప్ప స్పందించలేనంతగా ప్రభుత్వ యంత్రాంగం మొద్దుబారిపోయి ఉన్నది. ఇటీవలనే ఒక రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట అనేకమంది ప్రాణాలను హరించింది. పాతకాలపు ఈ ఒక్క వంతెన సరిపోవడం లేదని మరిన్ని నిర్మించాలని ఎంతో కాలంగా ప్రయాణికులు కోరుతున్నా పట్టించుకొనేవారు లేరు. ఒక దుర్ఘటన జరిగిన కొందరు బలైతే కానీ అధికార యంత్రాంగంలో చలనం రావడంలేదు. ఇది పాలనా సంస్కృతికి సంబంధించిన అంశం. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా, చురుకుగా ఉంటే అనేక సమస్యలు అతి సులభంగా పరిష్కారమైపోతాయి. బాలల భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా ధరంపూర్ దుర్ఘటన సూచిస్తున్నది. మన దేశంలో ప్రతి రోజు 43 మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారనేది దిగ్భ్రాంతికరమైన విషయం. పిల్లల భద్రతకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను మన దేశంలో పాటించడమే లేదు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన
### 220 మందికి ఉచిత వైద్యం



సబ్బవరం: మండలంలోని ఇరువాడ గ్రామం లోని కల్వరి బాపిస్టు చర్చి ఆవరణలో శనివారం 70వ ఉచిత వైద్య శిబిరం ఇరువాడ సంఘ కాపరి రెవ.స్వామి కె.సామ్యూల్ అధ్యక్షతన విశాఖపట్నం కల్వరి బాపిస్టు చర్చి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ఇరువాడ గ్రామ సర్పంచ్ బలిరెడ్డి అప్పారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 220 మందికి బీపీలు, జనరల్ టెస్టు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ పి.జోసఫ్, సెక్రటరీ మచ్చ అప్పారావు, డాక్టర్స్ ప్రజ్ఞ, వై.ఎం.సుభాషిణి, ఎన్.నళిని జోసఫ్, డి.శ్రీరామ మూర్తి, కమలాకర్, హేమలత, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి డిస్ట్రిబ్యూటరీలకు నెలరోజుల్లో భూసేకరణ

**-నీరు-ప్రగతి పనులు మరింత ముమ్మరం**
**-మార్చి 15లోగా కొత్త పనులకు ఆమోదం**
**-సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పనులపై కలెక్టర్ సమీక్ష**

విజయనగరం : జిల్లాలో తోటపల్లి ప్రాజెక్టు కుడికాలువ పరిధిలో డిస్ట్రిబ్యూటరీల వ్యవస్థ నిర్మాణ పనులు ఈ సీజనులో పూర్తిచేయాలని కలెక్టర్ వివేక్ యాదవ్ జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి అవసరమైన 354 ఎకరాల భూమిని త్వరగా సేకరించి అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇందులో ఇప్పటికే 252 ఎకరాల భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టామని, మరో 102 ఎకరాలకు ప్రక్రియ ప్రారంభించాల్సి వుందని భూసేకరణ అధికారి సాల్మన్‌రాజు వివరించారు. దీనిపై జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ మాట్లాడుతూ ఏప్రిల్ పదో తేదీలోగా భూసేకరణ ప్రక్రియలు పూర్తిచేయాలని భూసేకరణ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే, జలవనరుల శాఖల అధికారులు సంయుక్తంగా డిస్ట్రిబ్యూటరీలకు అవసరమైన భూసేకరణ పనులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి, భూసేకరణ సమస్యలు, నీరు-ప్రగతి పనులపై కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. గజపతినగరం బ్రాంచి కాల్వ పనులు మే నెలాఖరుకు పూర్తిచేయగలమని తోటపల్లి ప్రాజెక్టు ఇ.ఇ. రామచంద్రరావు వివరించారు. ఇప్పటికి 11 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన 9 కిలోమీటర్ల పనులు కూడా పూర్తిచేస్తామని తెలిపారు. అచ్యుతాపురం- కొండగండ్రేడు మధ్య ఆర్ అండ్ బి రోడ్డు తవ్వాల్సి వుందని, దీనికి అనుమతికోసం ఆ శాఖకు లేఖ రాశామని, అనుమతి రావాల్సి ఉందని తెలిపారు. రామతీర్థ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి నిధుల సమస్య లేనందున పనులు త్వరితగతిన జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సారిపల్లి గ్రామస్థులకు పునరావాస ప్యాకేజీ అందించేందుకు నలుగురు సభ్యులతో కమిటీ వేశామని, ఈ కమిటీ నివేదిక ఇస్తే సహాయం కోసం ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు.విజయనగరం పట్టణంలో చేపట్టిన పెద్దచెరువు పనులు మే నెలలో పూర్తిచేస్తామని జలవనరుల శాఖ డి.ఇ. వివరించారు. ఇప్పటికే రెండు పనులు పూర్తి చేశామని, మిగిలిన నాలుగు పనుల్ని ఒకటిన్నర నెలల్లో పూర్తిచేయగలమని చెప్పారు. నదుల అనుసంధానానికి సంబంధించిన పనులు వచ్చే నాలుగు నెలల కాలంలో పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తోటపల్లి ఇ.ఇ. రామచంద్రరావు తెలిపారు. వీటికి సంబంధించిన డిజైన్లు ప్రస్తుతం సిద్ధమవుతున్నాయని, భూసేకరణ పూర్తయిన వెంటనే టెండర్లు పిలుస్తామన్నారు. నీరు-ప్రగతి కింద చేపట్టే పనుల్లో భాగంగా జలవనరుల్లో పూడిక తొలగింపు, షట్టర్ల మరమ్మత్తులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ పనుల్లో ఇంజనీరింగ్ విద్యార్థులు, రిటైర్డ్ ఇంజనీర్ల సేవలను కూడా వినియోగించు కోవాలన్నారు. మార్చి 15 నాటికి కొత్త పనుల కోసం ప్రతిపాదనలు అందజేసి ఆమోదం పొందాలన్నారు. నీరు-ప్రగతిలో గత ఏడాది చేపట్టిన 109 పనులు ప్రస్తుతం జరుగుతున్నట్లు జలవనరుల శాఖ ఎస్.ఇ. సూర్యకుమార్ వివరించారు. ఈ పనుల్లో విజయనగరంలో 79, పార్వతీపురం డివిజనులో 8 యంత్రాలు వినియోగిస్తున్నట్టు పేర్కొన్నారు. నీరు-ప్రగతిలో 26 గొలుసుకట్టు చెరువుల పనులు కూడా జరుగుతున్నట్టు ఎస్.ఇ. తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, ఆర్‌డిఒలు కె.వి.మురళి, బి.సుదర్శనదొర, భూసేకరణ అధికారులు బాలాత్రిపుర సుందరి, గణపతిరావు, సాల్మన్‌రాజు, తోటపల్లి ఎస్.ఇ. పోలేశ్వరరావు, డి.ఇ. గోవిందరావు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అన్నమాచార్య సంకీర్తనలు



అన్నమాచార్య సంకీర్తనలు గానం చేస్తున్న కుమారి కె.నిఖితశ్రీవల్లి

విశాఖపట్నం : అన్నమయ్య పదకోకిల డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ మెయిన్‌రోడ్డులో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. నగరానికి చెందిన ప్రముఖ గాయని కుమారి కె.నిఖితశ్రీవల్లి అన్నమాచార్య సంకీర్తనలు మధురంగా గానం చేసి భక్తుల మన్ననలు పొందారు. ఈ సంకీర్తన కార్యక్రమానికి వ్యాఖ్యా తగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యవహ రించగా మృదంగంపై పి.కామేష్, తాళంపై యమ్.వెంకట రాజశేఖర్‌లు సహకరిం చారు. సంకీర్తనా కార్యక్రమానికి ముందు సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారా యణం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్. మూర్తి, ఎ.అన్నపూర్ణ, ప్రోగ్రామ్ కన్వీనర్‌గా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్.వి.రాజశేఖర్, కో-కన్వీనర్లుగా ఆచార్య కె.మురళీకృష్ణ, జె.సోమయాజులు వ్యవహరించారు.

శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం మేనేజర్ కె.పవన్‌కుమార్ ఆచార్య, నగరానికి చెందిన ప్రము ఖులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై సంకీర్తనా కార్యక్రమాన్ని వీక్షించారు.

## మిశ్రమ పంటలపై రైతుల ఆసక్తి

రోలుగుంట : మిశ్రమ పంటలపై మండల రైతాంతం ఆసక్తి చూపుతున్నారు. తక్కువ పెట్టుబడితో దిగుబడులు రావడంతో ఈ పంటలను మండలంలో పలు గ్రామాల్లో సాగు చేపట్టారు. బుచ్చింపేట, కుసర్లపూడి, జానకిరాంపురం, రత్నంపేట, అడ్డసరం తదితర గ్రామాల్లో బబ్బర, మినుము, టేకు పంటలు తదితర పంటలు వేశారు.

## కవి సమయం

### ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్క క్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్భాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహ మహోత్సవం ఏర్పాట్లు
చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బందు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయుద్వాలతో,
అక్షింతాల - ఆశ్వీరవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని - అగ్నిహోమము
చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు
పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు
జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు
7702977293

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: నవమి ఉ.8.59; మూల ఉ.7.02; ఉ.శే.వ.7.02; వ.సా.వ.5.41ల 7.28.

ఆదివారం 11-03-2018

a **మేషం** : మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. b **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. c **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. d **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుం టుంది. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుం బానికి మనశ్శాంతి లభిస్తుంది. e **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడు కులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపా రాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్ని కల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. f **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. g **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరు తుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసి పోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. h **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారుల వల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. i **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. j **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపా రస్తులకు సంతృప్తి కానవస్తుంది. k **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. L **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమా వేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజనాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్

### సంకీర్తన

స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే



మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న ఏఎస్‌డబ్ల్యూఒ

నర్సీపట్నం : విశాఖపట్నం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు డి.వి.రమణమూర్తి సారధ్యంలో ప్రభుత్వ పరంగా దుస్తులు నర్సీపట్నం సహాయ సాంఘిక సంక్షేమాధికారి పరిదిలో గల మెట్రిక్ పూర్వ, మెట్రిక్ అనంతరం వసతి గృహాలలో పని చేస్తున్న నాల్గో తరగతి ఉద్యోగులు 30 మందికి దుస్తులు పంపిణీ చేసినట్లు నర్సీపట్నం సహాయ సాంఘిక సంక్షేమాధికారి టి.సత్యనారాయణ తెలిపారు. అంకిత భావంతో పనిచేస్తున్న సిబ్బందిని కొనియాడారు. పదవ తరగతి పరిక్షలు దగ్గర పడుతున్న దఅష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం, ముఖ్యంగా ఆటలమ్మ స్మాల్ ఫాక్సు అమ్మవారు వంటి సీజనల్ వ్యాది సోకకుండా ముందు జాగ్రత్ చర్యగా వసతిగఅహమంతా పసుపు కలిపిన నీటితో కడగడం, వేపాకు పొగ పెట్టుట తోరనాలు కట్టుట వంటివి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వసతిగఅహ సంక్షేమాధికార్లు ఎ.బాబురావు, మడ్డు అప్పారావు, నాగలక్ష్మి, జె.ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, ఇండ్లు కేటాయింపుపై

## ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

### జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శని వారం కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాల అతిథిగృహములో ప్రారంభమైంది. రెండురోజులు పాటు జరగనున్న ఈ సమావేశంలో తొలుత ఇటీవల మృతిచెందిన జర్నలిస్టులకు ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు, ఇండ్లు కేటాయింపు ప్రభుత్వం విషయమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. ఇందు కోసం భారీగా కార్యక్రమాలు చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసారు. అక్రిడేషన్లు, విద్య, వైద్య సదుపాయాలు, హక్కులు, మరింతగా సాధించుకోవాలని నిర్ణయిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు. జర్నలిస్టులకు ట్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సాధనకు కృషిచేస్తామన్నారు. దీనిపై కార్యచారణ చేస్తున్నాట్టు చెప్పారు. ఈ నెలాఖరులోగా ఫెడరేషన్ పదేళ్ళ పండుగను విజయవాడలో ఘనంగా నిర్వహించు కోవాలని, ఇందులో మూడువేలకు తక్కువ లేకుండా జర్నలిస్టులు భాగస్వాములయ్యే విధంగా చూడాలని నేతలు ఆకాం క్షించారు. ఎ.పి. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. పరమే శ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి నవీన్‌రాజ్, జాతీయ కార్యదర్శి కోటేశ్వరరావు, అన్ని జిల్లాల జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీనగర్ కాలనీలో శ్రీదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట



దుర్గాదేవిని దర్శించుకున్న బండారు అప్పలనాయుడు

సబ్బవరం: మండలంలోని ఆరిపాక గ్రామ పంచాయితీలోని శ్రీనగర్ కాలనీలో శనివారం శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు జరిగింది. శనివారం ఉదయం 5 గంటల నుండి గణపతిపూజ, మండప ఆవాహనం, అగ్ని హోమం ప్రతిష్టాంగ హోమములు అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట శ్రీ తిరుపతి దేవస్థానం సమరత సేనా ఫౌండేషన్ వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు అప్పల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజ లందరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుని భక్తిభావం పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. మధ్యాహ్నం 12 గంటలకు భారీ అగ్ని సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, కొటాన అప్పారావు, గండి దేముడు, శరగడం శంకర్‌రావు, గ్రామ సర్పంచ్ శరగడం సాయి, అన్నపూర్ణ, చంద్రరరశేఖర్ దంపతులు, గ్రామ పెద్దలు, ఆలయ సేవా సంఘం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పల్స్‌పోలియో విజయవంతం చేయండి

గొలుగొండ : 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆదివారం పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని కేడిపేట వైద్యాధికారి వి.పద్మప్రియ పిలుపునిచ్చారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ చేశారు. ముఖ్యంగా కేడిపేట ప్రధాన రహదారిలో నినాదాలు చేస్తూ పోలియో చుక్కలు అవిష్యకతను వివరించారు. ఈ సందర్బంగా వైద్యాధికారి వి.పద్మప్రియ మాట్లాడుతూ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు. మండలంలో గొలుగొండ పిహెచ్‌సి పరిధిలో 29 బూత్‌ల ద్వారా 18 వందల మంది పిల్లలకు, కేడిపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 31 బూత్‌లు ద్వారా సుమారు రెండు వేల మంది చిన్నారులకు ఆదివారం పల్స్‌పోలియో చుక్కలు అందించాల్సి ఉంది.

# తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమతో జాగ్రత్తగా పెంచాల్సిన బాధ్యత ఉంది

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమతో జాగ్రత్తగా పెంచాల్సిన బాధ్యత వుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం దీనదయాళపురం ప్రభుత్వ బాలుర గృహంలో సాథీ మరియు బాలుర సంక్షేమ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ఫ్యామిలీ రీ యూనియన్ ఎండ్ క్యాంప్ క్లోజింగ్ శర్మనీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గల పలు రాష్ట్రాల నుండి బాలురు రక రకాల కారణాలతో ఇంట్లో చెప్ప కుండా పారిపోయి రైళ్లలోను, బస్సులలోను వస్తున్నారని, వారిని ఛైల్డ్ ప్రొటెక్షన్ ఫోర్స్ వారు తమ ఆధీనంలోకి తీసుకుని ప్రభుత్వ బాలుర గృహంలో చేర్పించి వారి తల్లిదండ్రుల ఆచూకీని తెలుసు కొని తిరిగి వారికి అప్పగించడం అనేది ఎంతో హర్షించదగిన విషయమన్నారు. ఇటువంటి మంచి కార్య క్రమంలో పాల్గొన్నందుకు తనకు తృప్తిగా వుందని ఎన్‌జిఒ ఆర్గ నైజేషన్ సభ్యులు, స్టేక్ హోల్డర్స్, మీడియా అందరం కలిసి పని చేయడం వలన పిల్లలు వారి తల్లిదండ్రుల వద్దకు చేరుకోగలుగు తున్నారన్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్‌శరణ్ మాథుర్ మాట్లాడుతూ రైళ్లలో ఈ విధంగా అనధికారంగా వస్తున్న పిల్లలను గుర్తించడానికి రైల్వే రెస్క్యూటీమ్ ఎల్లవేళలా పనిచేస్తుందన్నారు.

డీసీపీ ఫకీరప్ప మాట్లాడుతూ రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లలో ఈ విధంగా దొరికిన పిల్లలను బాలల గృహాలకు పంపడం జరుగుతుందని, అంతేకాకుండా పోలీసు ఆర్గనైజేషన్ తరపున పాపా హోమ్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు.

సాథీ ఆర్గనైజేషన్ ప్రతినిధి జాన్‌ఫీటర్ మాట్లాడుతూ ఇంటినుంచి పారిపోయి వచ్చిన పిల్లలను హోంలో వుంచి 40రోజుల పాటు వారికి ప్రత్యేక శిక్షణ, యోగా నేర్పిస్తున్నామని, అన్ని రకాల అంశాలపై వారికి తర్ఫీదునిచ్చి తిరిగి ఇంటికి వెళ్లే విధంగా చూస్తా మన్నారు. 26మంది పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించి పంపిస్తున్నామని తెలిపారు. రైల్వే ఛైల్డ్ ప్రొటక్షన్ కమిటీసభ్యులు అబ్దుల్ రఖీబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కె.వీరయ్య, సాథీ ఆర్గనేషన్ కౌన్సిలర్ సుజాతా, మహేందర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# 12 నుంచి ఒంటిపూట బడులు

విజయనగరం : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు ప్రకారం ఈనెల 12తేదీ నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఎండల తీవ్రతను ద ృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒంటిపూట బడులను ప్రకటించిందని తెలిపారు. 12 తేదీ నుంచి ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలు వరకు మాత్రమే పాఠశాల ఉంటుందని తెలిపారు. సమయాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. స్కూల్ అసెంబ్లీ 7.50 నిమిషాలు నుంచి 8 గంటలు వరకు, మొదటి పీరియడ్ 8గంటల నుంచి 8.40, రెండవ పీరియడ్ 8.40 గంటల నుంచి 9.20 వరకు, మూడవ పీరియడ్ 9.20 నుంచి 10గంటలు, స్వల్ప విరామం 10గంటల నుంచి 10.20 నిమిషాలు వరకు స్వల్ప విరామం ఉంటుందని తెలిపారు. నాలుగో పీరియడ్ 10.20 నిమిషాల నుంచి 11 గంటల వరకు, ఐదో పీరియడ్ 11 నుంచి 11.40 గంటలు వరకు, ఆరో పీరియడ్ 11.40 నుంచి 12.30గంటలు వరకు నిర్వహించాలని టైమ్‌టేబుల్‌ను డిఇఒ ప్రకటించారు. అన్ని మండలాల ఎంఇఒలు, హెచ్‌ఎంలు ఈ ఉత్తర్వులను పాటించాలని తెలిపారు.

## ఉన్నత పాఠశాల స్థలంలో

# ఇంటి నిర్మాణంపై ఫిర్యాదు



ఇంటి నిర్మాణానికి తవ్విన గోతులు

రావికమతం : మండలంలోని జెడ్.కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలం ఆక్రమణకు గురవుతోంది. గాలి మల్లిబాబు అనే వ్యక్తి హైస్కూల్ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా, అక్కడే పక్కా భవన నిర్మాణానికి సిద్దమయ్యారని ప్రధానోపాధ్యాయుని ప్రసన్న తహసీల్దార్ సిద్దయ్య, ఎంఇఒ అప్పారావులకు ఫిర్యాదు చేశారు. మల్లిబాబు తన స్థలందాటి ఉన్నత పాఠశాల ఆవరణలో పునాదులు తీశాడు. ఈ చర్యను కొందరు అడ్డగించారు. రెండు రోజుల క్రితం సర్వేయరును పంపించి సర్వే చేయించగా ఆ స్థలం హైస్కూల్‌కు చెందినదిగా గుర్తించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని స్పష్టం చేశారు. అయినా ఆక్రమణదారుడు మరో సారి అదే స్థలంలో ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండగా అధికారు లకు ఫిర్యాదు చేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి

# నిధులు కేటాయించాలి

### మంత్రికి ఏపియుడబ్ల్యుజె వినతి



విజయనగరం: రాష్ట్ర బడ్జెట్‌లో పాత్రికేయుల సంక్షేమానికి 200 కోట్ల రూపాయలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఏపియుడబ్ల్యుజె జిల్లా పాత్రికేయ బృందం శు క్రవారం రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అర్హులైన జర్నలిస్టులందరికి ట్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఇళ్ళ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని గతంలో మంత్రి కాలువశ్రీనివాసరావును కోరామని వినతి పత్రంలో గుర్తుచేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్‌లో ఒక్కపైసా కూడా కేటాయించక పోవటం శోచనీయమని తెఎలిపారు. ఇప్పటికైనా సవరణ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

వినతిపత్రాన్ని జిల్లా అధ్యక్షులు వి.మహాపాత్రో. ఎం.ఎస్.ఎన్. రాజు, రాధాకృష్ణ, ఎం.విజయ భాస్కర్. వై.ఎస్. పంతులు, పంచాది అప్పారావు, మంత్రిప్రగడ రవి, సముద్రాల నాగరాజు, లింగాల నరసింగరావు, గొట్టాపు త్రినాధ్, ఎం.హరీష్ కుమార్, టి.వి.ఆర్. మూర్తి, జె.శేషగిరి రావు, వేదుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర సంచార పుస్తకాలయం ప్రారంభం



విశాలాంధ్ర సంచార పుస్తకాలయం ప్రారంభిస్తున్న ఎస్సై అప్పన్న

నర్సీపట్నం : నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం విశాలాంధ్ర సంచార పుస్తకాలయం టౌన్ ఎస్సై జి. అప్పన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పుస్తకాలు చూసాక అందరికి ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయని ముఖ్యంగా పిల్లలకు వైజ్ఞానిక మరియు కథల పుస్తకాలు ,నవలలు,కంప్యూటర్ పుస్తకాలు ,ఆడవారికి వంటలు, ఆధ్యాత్మిక మరియు మెడిటేషన్, ఆరోగ్యానికి సంబంధించిన పలు పుస్తకాలు లభిస్తున్నాయి వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తకాలయం సిబ్బంది నాగరాజు ఉన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు

# న్యాయం చేయాలి



గాజువాక : 50వవార్డు పరిధి ఉప్పరకాలనీలో శనివారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మొన్న జరిగిన అగ్నిప్రమాద బాధితులతో సమావేశమయ్యారు. పెదగంట్యాడ ఎమ్మార్వో పార్వతీశంతో మాట్లాడి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. అలాగే ముఖ్యమంత్రితో మాట్లాడి ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా పూర్తిగా నష్టపోయిన 60 కుటుంబాలకు 98900/- చొప్పున పాక్షికంగా నష్టపోయిన 13 కుటుంబాలకు 9000/- చొప్పున నష్టపరిహారం మంజూరు అయ్యాయన్నారు. అలాగే వీరికి ఎప్పుడూ అండగా వుంటామని ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద 2,50,000/- మంజూరు చేసి పక్కాగా ఇల్లులు నిర్మిస్తోందన్నారు. అలాగే దొడ్డి రమణ మాట్లాడుతూ ఎమ్మెల్యేకి, ఎమ్మార్వోకి కృతజ్ఞతలు తెలియజేశారు. చాలా మంది దాతల నుండి నిత్య అవసరాలను సమకూర్చామన్నారు. కార్యక్రమంలో దొడ్డి రమణ, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, ఎమ్మార్వో పార్వతీశం రావు, మంజుల, సింహాచలం, కృష్ణ, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహం చేసుకుంటున్న వారికి శతమానం బహుమతి



నర్సీపట్నం : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కలాసీ కాలనీలో కులాంతర వివాహం చేసుకుంటున్న వధువుకు నూకాలమ్మ దేవస్థానం చైర్మన్ మాకిరెడ్డి అప్పారావు శతమానం, పసుపు కుంకుమ, చీర బహుమతిని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు చేతుల మీదుగా అందజేశారు. గిరిజన కులానికి చెందిన గొంతి వెంకటేష్‌కు, వెలగ కులానికి చెందిన వెంకటలక్ష్మికి శనివారం వివాహం కానుంది. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ అప్పారావు పుట్టిన రోజు సందర్భంగా ఇచ్చిన మాటను ఇప్పుడు నిల బెట్టుకోవడం మంచి విషయ మన్నారు. ఇటు వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న అప్పారావును ఆయన కొనియాడారు. ఈ కార్య క్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ప్లీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసి వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, నైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

**BEFORE THE HON'BLE JUDGE, ADDITIONAL FAMILY COURT AT VISAKHAPATNAM.**

**I.A.No.161/2016 in F.C.O.P.No.1253/2014**

**Between:**

**DHANALA RAJA RAMESH BABU** ...Petitioner/Husband

**And:**

**DHANALA ADI LAKSHMI** ...Respondent/Wife

**NOTICE TO RESPONDENT**

**To:**

**DHANALA ADI LAKSHMI, W/o.Raja Ramesh Babu and d/o Madugula Dharma Rao, House Wife, Hindu, Aged about 24 years, r/o Qtr. No.558, Type-1, Port Quarters, Saligramapuram, Kailasapuram Area, Visakhapatnam-530 024.**

Please take notice that the above named Petitioner/ Husband has instituted the above numbered I.A.No.161/2016 against you and the same stands posted to **dt.06-04-2018 at 10-30 a.m.,** for your appearance. On that day you are personally or through Advocate attend before the Hon'ble Court at **10-30 a.m.** Failing which the matter will be heard and determined in your absence ex-parte as per law.

**(By Court Order)**

**Y.T.R.RAO**
**G.T.MURTHY & M.V.LAKSHMI**
**Advocates**
**# 48-7-45/A, Sree Nagar,**
**Visakhapatnam-16.**
**Mobile: 9290-800-499/924-6677-924**

# కాకినాడ నుంచే అంతర్జాతీయఖ్యాతి అంకితభావంతో సమాజసేవ



కాకినాడ : ఒక అంతర్జాతీయ సేవాసంస్థను కాకినాడ నుండి ప్రారంభించడంద్వారా ప్రపంచ ఖ్యాతి జిల్లాకు దక్కిందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. అంకితభావంతో సమాజసేవ చేసేందుకు అలయన్స్ క్లబ్ రూపు దిద్దుకోవడం క్రమంగా విస్తరించడం సేవకు నీరాజనం అర్పించినట్టుగా భావించ వచ్చున్నారు. కలసి కట్టుగా సేవకు పునరంకితం కావడమే లక్ష్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగ అలయన్ క్లబ్ పూర్వగవర్నర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ సేవలోనే సంతృప్తి ఉందన్నారు. కాకినాడ ధన్యఫంక్షన్ హాలులో అలయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ వనుం శ్రీనివాసరరావు అధ్యక్షతన జరిగిన జోన్ సమ్మేళనంలో చప్పిడి అతిథిగా పాల్గొన్నారు.మరో అతిథి106 గవర్నర్ టిఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ శరవణ్ క్లబ్ చేసిన సేవలను ప్రసంసించారు. బెన్స్ క్లబ్ అధ్యక్షులుగా శరవణ్ అధ్యక్షులు అలై కృష్ణగోపాల్ లునాని,జోన్ ఛైర్మన్‌గా శ్రీనివాసును ప్రకటించారు. అనంతరం అలై.డా.చప్పిడిని అతిథులు ఘనంగా సత్కరించారు. బన్ ట్రెజరర్‌గా రవి,వివేకానంద క్లబ్ అధ్యక్షులు ప్రభాకర్ శర్మ,కార్యదర్శి రాజు, కోశాధికారి సత్య ప్రసాద్ వనుము చేతుల శ్రీనివాసరావు చేతుల మిదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సమావేశంలో రీజియన్ ఛైర్మన్ వెంకటరెడ్డి, తాయినగేష్, మెర్లో ఛైర్మన్ ముని రెడ్డి, జిల్లా కోశాధికారి సత్తి వెంకటరెడ్డి, రవి, రవి శంఖర్,పిఆర్‌వో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా నూకాలమ్మ గరగల మహోత్సవం



అన్నవరం : తూ.గో.జిల్లా మండపంలో ఉన్న నూకాలమ్మవారి గరగల మహోత్సవం శనివారం అన్నవరంలో అత్యంత వైభవంగా జరిగింది. కలియుగ ప్రారంభానికి సంకేతంగా నిలిచే ఉగాది పర్వదినానికి ముందు రోజు అనగా పాల్గున బహుళ అమావాస్య రోజు శ్రీ శ్రీ నూకాలమ్మవారు జాతర జరుగుతుంది. నూకాలమ్మ వారు ఇక్కడి గ్రామ దేవతగా వెలుగొందు చున్నది. ఈ అమ్మవారు చాలా శక్తివంతమైన తల్లి అని ఇక్కడ గ్రామస్థుల నమ్మకం. అయితే జాతరకు వారం రోజులు ముందుగా అమ్మవారు అన్నవరం అత్తి కుటింబీకుల అడపడుచుగా ఉన్నందున ఇక్కడ నుండే చీర, సారె అందిస్తుంటారు. అదే ఆనవాయితీగా ముందుగా శనివారము ఉదయం 11 గంటలకు అమ్మవారు పూల గరగతో వచ్చారు. గ్రామంలో ఉన్న మహిళలు అంతా పూలగరగకు బిందెలతో నీళ్లు పోసి పసుపు, కుంకుమ, చనివిడి, వడ పప్పు వంటి వాటిని నివేదించారు. మధ్యాహ్నము 12 గంటల నుండి గరగల నృత్యం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు వారు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసారు. అదేవిధంగా కొంతమంది భక్తులకు పులిహోర, రస్నా పంపిణీ చేసారు.రాత్రి 9 గంటలకు పెద్ద రావిచెట్టు సెంటర్ నందు అమ్మవారి జాగరణ నిర్వహించారు. గరగల కోలాటం, వినోదకార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేసారు.

# రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలు మూసివేయటం విరమించుకోవాలి

ఆలమూరు : ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను మూసివేయటం విరమించుకోవాలని బాలల హక్కుల ప్రజాధ్వని సమావేశం తీర్మానించింది. స్థానిక శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో శనివారం బాలల హక్కుల ప్రజాధ్వని జిల్లా సర్వసభ్య సమావేశం శ్రమ సంస్థ ప్రతినిధి జిల్లేళ్ల శేషగిరిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బాలల హక్కులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించారు. బాలల హక్కులకు సంబంధించిన అన్ని సంస్థలలో (పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు మొదలగునవి) మౌళిక సదుపాయాలు కల్పించాలని, లిటరసీ క్యాంపులు ద్వారా బాలల సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించాలని, శానిటరీ నేప్కిన్స్‌ను పాఠశాలలో బాలికలకు ప్రభుత్వమే అందజేయాలని, ఉచిత నిర్బంధ విద్యా హక్కుచట్టం పరిధిలోనికి 3 నుండి 6 సం॥లు, 15 నుండి 18 సం॥ల పిల్లలను తీసుకురావాలని, బాలల పరిరక్షణ కమిటీలను జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు నిర్మించి పటిష్టపరచాలనే డిమాండ్స్‌ను తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పి.వి.సి.ఆర్. జిల్లా ప్రతినిధులు పృధ్వీరాజ్, సత్యనారాయణ, ప్రసాదం, సత్యవతి, అంబేద్కర్, రామకృష్ణ, భీమశంకర్‌తో పాటు జిల్లా నలుమూలల నుండి పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

## 13న ఈ.బి.సి. ఋణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

ఆలమూరు : ఆర్థికంగా వెనుకబడిన తరగుతుల (ఈ.బి.సి.) ఋణ ధరఖాస్తుదారులకు ఈ నెల 13వ తేదీ ఉదయం 11 గంటల నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడుచున్నట్లు ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. ఒ.బి.ఎమ్.ఎమ్.ఎస్. ద్వారా బ్యాంకు ఋణాలు పొందటానికి దరఖాస్తు చేసుకున్న ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారు తమ దరఖాస్తులతో ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావలసినదిగా ఎంపిడిఓ బుజ్జి కోరారు.

## ఎంవివిఎస్ మూర్తికి రాజ్యసభ స్థానం కేటాయించాలి




విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ ఎం.వి.వి.ఎస్.మూర్తికి రాజ్యసభ స్థానం కేటాయించాలని ఆ పార్టీ నగర సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పి.వి. రామరెడ్డి మాట్లాడుతూ విశాఖతో పాటు ఉత్తరాంధ్ర సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఎం వి.వి.ఎస్.మూర్తికి రాజ్యసభ స్థానం కేటాయించాలని కోరారు. ఆయన అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింతగా పని చేస్తారని చెప్పారు. ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

డాక్టర్ విల్లూరి చక్రవర్తి మాట్లాడుతూ రెండు సార్లు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన ఎం.వి.వి.ఎస్.మూర్తిని రాజ్యసభకు పంపిస్తే ఎంతో ఉత్తమమని చెప్పారు. ప్రతి అంశం పై కూడా ఆయన పట్టు ఉందని అన్నారు. ఆయన అనుభవం కూడా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి రాజ్యసభ స్థానం కేటాయించడం సరైనదేనని చెప్పారు.

అవసరమైతే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను కలసి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తామని వెల్లడించారు.

ఈ సమావేశంలో ఇరోలి మరియదాసు, కేదరి లక్ష్మీ, ఉమామహేశ్వర రావు, వడ్డాది పోలారావు, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన వాడపల్లి

రావులపాలెం : దేశంలో సుప్రసిద్ధ క్షేత్రాల సరసన చేరిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం భక్త జన సందోహంతో గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామి వార్కి నీరాజన మంత్రపుష్పం అర్చన, అభిషేకం, సుప్రభాత సేవ వంటి కార్యక్రమాలతో స్వామి వార్ని మేలుకొల్పిన అనంతరం భక్తులు స్వామి వార్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రంలోని నలు మూలలనుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి శనివారం ఏడు శనివారముల వ్రతం చేసుకొనుచున్న భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సత్యదేవ ఫెన్షనర్స్ ఆద్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సత్యదేవా ఫెన్షనర్స్ అసోసియేషన్ మరియు స్టేట్ గవర్నమెంట్ ఫెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో సర్వీస్ ఫెన్షనర్స్, ఫ్యామిలీ ఫెన్షనర్స్ మరియు గ్రామ ప్రజలకు శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం వారిచే ఉచితంగా అన్నిరకముల కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్స్‌కి అవసరమైన సభ్యులను ఆసుపత్రికి రమ్మని చెప్పి, కొంతమంది కళ్లజోళ్లు అవసరమని వ్రాసారు. కిరణ్ కంటి ఆసుపత్రి వారికి శ్రీ సత్రదేవ ఫెన్షనర్స్ యూనియన్ తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసారు.

## రాజ్యాధికారమే లక్ష్యం వర్గీకరణకు నిరసనగా ఛలో ఢిల్లీ



కాకినాడ : దళితుల ఆత్మగౌరవాన్ని పెంపొందించుకొనేందుకూ. ..రాజ్యాధికారం దక్కించుకొనేందుకు సంఘటిత పోరాటమే శరణ్యమని పి.వి. రావు మాలమహానాడు నాయకులు పిలుపునిచ్చారు. దళితులను నిలువునా చీలుస్తూ ఎబిసిడి వర్గీకరణతో విడగొడుతున్న రాజకీయ నాయకులకు బుద్ది చెప్పేందుకు రాజ్యాధికారమే శరణ్యమని పేర్కొన్నారు.

దశలవారీ పోరాటంలో భాగంగా వర్గీకరణను నిరసిస్తూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 27వతేతీన జరిగే ఛలో ఢిల్లీ పిలుపుతో గోడ పత్రికలను నాయకులు ఆవష్కరించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పండు అశోక్ కుమార్, సమతాసైనిక్ దళ్ అధ్యక్షుడు కలవల కృష్ణమూర్తి(గాంధీ), తాతపూడి శ్రీను, డేగల సూర్యప్రకాష్, నక్కాశ్రీను, యాళ్ళ జీవన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ డైరీలో సభ్యత్వం ఉన్నవారికి అధిక రాబడి



అచ్యుతాపురం: హెరిటేజ్ డైరీలో సభ్యత్వం తీసుకున్న పాడి రైతులకు పాల ఉత్పత్తిలో అధిక రేటు అలాగే పశువుల దాణాలో ఇన్సురెన్స్‌తో పాటు సబ్సిడీ కల్పిస్తుందని హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో శనివారం ఆయన మండలంలో కొన్ని గ్రామాల్లో హెరిటేజ్ డైరీలో సభ్యత్వం కలిగి మృతి చెందిన ఆవులు, గేదెల పాడి రైతులకు రూ॥ 2,15,000లు చెక్కులను అందజేసారు. అలాగే హెరిటేజ్ డైరీ ట్రస్ట్‌లో సభ్యత్వం ఉన్నట్లైతే సాధారణ మరణ భీమాకు రూ॥25,000లు, ఎక్సిడెంటల్ మరణభీమా అయినట్లైతే రూ॥ 2,00,000లు అందజేస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో రీజనల్ మెనేజర్ పి.నాగేశ్వర్రావు, కె.నరసింహమూర్తి, మేనేజర్ కూండ్రపు శేషు, నాగ ప్రభు, రాఘవ, ఏజెంట్ రాంబాబు, గిరి రైతులు ఉన్నారు.

## ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

### మహిళలు చైతన్యవంతులుగా తయారుకావాలి - ఎస్.పి. రాజకుమారి

రావులపాలెం : భారతదేశంలో విద్యావంతులైన స్త్రీలు తక్కువగా ఉన్నందువల్లే మహిళలపై హత్యాచారాలు పెచ్చుమీరాయని రాజమహేంద్రవరం అర్బన్ ఎస్‌పి రాజకుమారి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పారా మహిళా విభాగ కోఆర్డినేటర్ పోతుమూడి శేషారత్నం అధ్యక్షతన పారా, పూలే అంబేద్కర్ సాధన సమితి, భోస్కో మాక్స్ సంయుక్తంగా సావిత్రిభాయ్ పూలే 121 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్.పి. రాజకుమారి తొలుత పూలే చిత్ర పటానికి పూల మాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ స్త్రీలేనిదే పురుషుడు లేడని, బ్రిటీష్ వారి కాలంలో స్త్రీలకోసం పోరాటాలు సల్పిన ఏకైక మహిళ సావిత్రి భాయి పూలే అని అన్నారు. దేశంలోనే ఆమె మొట్టమొదటి ఉపాధ్యాయురాలని, స్త్రీలు విద్యనభ్యసించాలనే ఏకైక లక్ష్యంతో స్కూళ్ళను స్థాపించి ప్రారంభించిన ఘనత పూలేదే అని కొనియాడారు. స్త్రీలు విద్య పట్ల ఆశక్తి కనబరిచి విద్యా వంతులుగా తయారుకావాలని, అప్పుడే సమాజంలో జరిగే దురాచారాలను ఎదుర్కోగలమని అన్నారు. మరొక ముఖ్య అతిథి విద్యా కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో స్త్రీని గౌరవించి వారికిచ్చే ఉన్నతమైన స్థానాన్ని కల్పించినట్లయితే చైతన్యవంతులుగా ఎదిగి స్త్రీలు కీర్తి శిఖరాలను అదిరోహిస్తారన్నారు. జిల్లా ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన పూలే ఎన్ని అవమానాలు ఎదురైనా ఆదర్శం కోసం శక్తి వంచన లేకుండా అందరికీ విద్య నందించారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, నందం వీర వెంకట సత్యనారాయణ, సిడిపిఓ అనంతలక్ష్మి, మార్పు సంస్థ డైరెక్టర్ ఎమ్. రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిసి జాబితాలలో కాపులను చేరిస్తే సహించేది లేదు



యానాం : ఆంధ్రప్రదేశ్‌లో బిసి కులాల జాబితాలో కాపులకు రిజర్వేషన్ కల్పించే డిమాండ్‌ను బిసి సంఘాల నేతలు వ్యతిరేకించారు. శనివారం స్థానిక బెజవాడ గార్డెన్స్‌లో అగ్నికులక్షత్రియ కల్యాణమండపంలో జరిగిన బిసి కులాల సమావేశంలో నేతలు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని రాజకీయ పదవులు వారే ముందున్నారని ఇతర కులాల వారికీ నామమాత్రంగా పదవులు దక్కుతున్నాయని కాపులను బిసి కులాల జాబితాలో చేరిస్తే బిసి జాబితాలో ఉన్నవారు మరింత తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఎపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఇప్పటికే రాష్ట్రపతికి ప్రధాన మంత్రికి ఫిర్యాదుచేయడం జరిగిందన్నారు. ఈ వ్యవహారంపై ఇక ముందు పెద్ద ఎత్తున ఉద్యమం చేసేందుకు బిసి కులాలు సమీకరించాలన్నారు. ఈ కాపులకు ఉన్న రాజకీయ పదువులపై దర్యాప్తుచేసి శ్వేత పత్రం విడుదలచేయాలని డిమాండ్‌చేయారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు, బిసి మేధావులు కె. కొండలరావు, సాకా సత్యనారాయణ, పి. రామకృష్ణ, కె. దుర్గారమేష్, వి. గంగాధరరావు, టి. జయప్రకాష్, ఎం. ఇజ్రాయల్. వి. దుర్గాశంకర్, కె. వరలక్ష్మి, యానాంకు చెందిన బిసి సంఘాల నాయకులు మల్లాడి సత్తిబాబు, చింతా వెంకటేశ్వర్లు, ఎం సుబ్బారావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కు ధన్యవాదాలు

యానాం : నాల్గు సంవత్సరాలు నుండి పెండింగ్‌లో పెట్టుకొని రెండు పనులకు క్లియరెన్స్ ఇచ్చినందుకుగాను పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీకి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈఫిల్ టవర్‌కు సంబంధించిన రూ. 12.36 కోట్లు, పుదుచ్చేరిలోని టూరిజం పనులకు రూ. 5.60 కోట్లు నిధులకు గత నాల్గు సంవత్సరాలుగా నిధుల విడుదలచేయాలని విజ్ఞాప్తి చేసినప్పటికీ నేటికి ఆ పనులకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే యానాంలోని నర్సు క్వార్టర్స్ స్థలంలో నూతన భవన నిర్మాణానికి కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని గవర్నర్‌కు పంపడం జరిగిందన్నారు. దీనికీ సంబంధించిన ఫైల్ క్లియర్ చేయడం జరిగిందని ఈ రెండు పనులు పిడబ్ల్యుడికి అప్పగించడం జరిగిందన్నారు. ఆదిద్రావిడ శాఖ ద్వారా ఆరు పనులకు ప్రభుత్వ నిధులు విడుదలచేసిందన్నారు. దరియాలతిప్పలోని పార్కులో గ్రౌండ్ అభివృద్ధి పనులకు 41 లక్షలు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 13 లక్షలు, పరంపేటలో అభివృద్ధి పనులకు రూ. 10 లక్షలు దరియాలతిప్పలో కల్యాణ మండపం మరమ్మతు పనులకు రూ. 15 కోట్లు, అంబేద్కర్ నగర్‌లో రీడింగ్ రూం నిర్మాణానికి రూ. 7 లక్షలు, అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 15 లక్షలు నిధులు కేటాయించామని ఈ పనులు ఏప్రిల్‌లో మొదలై జూన్‌లో పూర్తిచేయనున్నామన్నారు. మెట్టకూరు రోడ్డు నిర్మాణ పనులకు కోటీ 40 లక్షలు రూపాయల నిధులు విడుదల అయ్యాయన్నారు. దరియాలతిప్ప, సీతారాం నగర్ ప్రధాన డ్రైనేజ్ నిర్మాణ పనులకు రూ. 1.35 కోట్లు నిధులు విడుదల అయ్యాయని ఈ రెండు పనులు మే నెలలోగా పూర్తిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మత్స్యకారులకు సేవింగ్ స్కీమ్ ద్వారా రూ. 4.43 కోట్లు విడుదలచేసి ఈ నెలాఖరుకు ఒక్కొక్క మత్స్యకారునికి రూ. 2700 చొప్పున పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మందికి వారి అకౌంట్‌కు జమకానున్నాయన్నారు. వచ్చే బడ్జెట్‌లో సేవింగ్ స్కీమ్‌లో మత్స్యకారుడు రూ. 1500 కడితే కేంద్ర ప్రభుత్వం రూ. 3000 జతచేసి రూ. 4500 ఇవ్వనున్నాదన్నారు. వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఈ నిధుల విడుదలచేస్తామన్నారు. మత్స్యకారులకు ఒక్కొక్క ప్రాజెక్టు క్రింది ఒక బోటు నిర్మాణానికి రూ. 80 లక్షలు 50 శాతం సబ్సిడీపై కేంద్ర మత్స్యశాఖ ద్వారా రుణాలు ఇవ్వనున్నాదన్నారు. మత్స్యకారులు చేపలవేటలో బోటులు కోల్పోయిన వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ రుణాల మంజూరికీ అనుమతులు తీసుకొచ్చామన్నారు. నేషనల్ మత్స్యశాఖ ఆఫీసు హైదరాబాద్‌లో ఉందని అర్హులైనవా దరఖాస్తుచేస్తారాన్నరు. ఏటిగట్టు రక్షణ పనులకు కేంద్ర ప్రభుత్వం 114 కోట్ల 30 లక్షల రూపాయల నిధులు విడుదలచేయనున్నాదన్నారు. 2010లో ఈ పనులకు 139.67 కోట్లు మంజూరు చేయగా తొలివిడతలో 23.7 కోట్లు విడుదల చేసిందన్నారు. అయితే దీనిపై సిబిఐ దర్యాప్తు రావడంతో పనులు నిల్చిపోయాయని మరలా సిబిఐ దర్యాప్తు పూర్తి అయిన తరువాత క్లీన్ చిట్ ఇవ్వడంతో కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించి పరిశీలించి ఒక నివేదిక ఇవ్వడంతో ఈ పనులకు రూ. 230 కోట్లు వ్యయం అవుతుందన్నారు. దీనిపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి కమిషనర్ ఇఇ, జెఇ, నేషనల్ కన్సల్టెంట్‌తో కలిసి జిఒ విడదులచేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వేసవిలో జిఓ విడదుల అవుతుం దని వచ్చే వారం ఎన్ని నిధులు విడుదలచేస్తారన్నది స్పష్టం కానున్నాదన్నారు. ఈ ప్రాజెక్టుకు నిదులు విడుదల చేయడానికి సహకరించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి రైతులు, ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## 12 నుంచి లేటరైట్ లారీలు నిలిపేస్తాం

నాతవరం : నాతవరం మీదుగా వెళ్తున్న లేటరైట్ లారీలను ఈ నెల 12 నుంచి నిలిపివేస్తామని వైసిపి నియోజకర్గ కన్వీనర్ పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. ఈ మేరకు ఆయన నాతవరం, సరుగుడు గ్రామాలను సందర్శించారు. లేటరైట్ ప్రభావంతో పడుతున్న ఇబ్బందులపై గ్రామస్థులతో చర్చించారు. లేటరైట్ తవ్వకాలు చేస్తున్న సరుగుడు పంచాయతీకి రావాల్సిన రూ.కోటి పైగా రాయల్టీ ఇప్పటికీ జమ కాలేదన్నారు. ఈ విషయమై ఆర్డీవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. నాతవరం, మర్రిపాలెం మీదుగా అధిక లోడు లారీలు తిరగడం వలన రోడ్డు పాడవుతున్నాయన్నారు. పై సమస్యలు పరిష్కరించకపోయినందున ఈ నెల 12నుండి లేటరైట్ లారీలను నిలుపుదల చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆయనతో ఆపటు వైసిపి రాష్ట్ర కమిటీ సభ్యులు అంకంరెడ్డి జమీలు, వైసిపి మండలాధ్యక్షులు శెట్టి నూకరాజు, పలువురు పాల్గొన్నారు.

## దాచుకున్న సొమ్ముకు రెక్కలొస్తున్నాయి

విజయనగరం: నువ్వు దాచుకున్న సొమ్ము నీకు తెలియకుండా కాజేస్తారు. దానికి సరైన కారణం చెప్పరు. కనీసం మెసేజ్ కూడా ఇవ్వరు. రానురాను బ్యాంకుల మీద విశ్వాసం పోయి, ఉన్న డిపాజిట్లను విత్‌డ్రా చేసుకుంటున్నారు. తద్వార నిల్వలు లేక ఏటిఎంలు ఖాతాదారులను వెక్కిరిస్తున్నాయి. ఇటీవల ఎస్‌బిఐలో ప్రతీ ఖాతాలోంచి 147.50 రూపాయలు మాయం అయింది. దానిమొత్తం లెక్కవేస్తే కళ్ళు తేలవేయవలసిందే! ఎందుకు మన ఖాతలో సొమ్ము బ్యాంకు వారు తీసుకున్నారని అడిగితే సంతృప్తికర సమాధానం రాదు. ఎదో మనకి సేవలు చేసినట్లు తెగ కథలు చెబుతారు. దేశంలో 420 మిలియన్ల ఖాతాదారుల సొమ్ము అలా బ్యాంకుల ఖాతాల్లో జమ అయిందిట. అంటే సుమారు 6లక్షల19వేల 500 కోట్ల రూపాయలు. ఇది ఎవరికి చెందింది? ఇక 147రూపాయల 50 పైసల్లో 18 శాతం జిఎస్‌టి. అది కూడా మనమీద భారమే! దీనని బట్టి ఖాతాదారులు మనకెందుకు ఈ ప్రశ్నలని వారికి ఉన్న డిపాజిట్లను కామ్‌గా వెనక్కు తీసుకుంటున్నారు. లేదంటే మనసొమ్ము ఇవ్వడానికి తెగ ఫీలైపోతారు బ్యాంకర్లు ఏ పెళ్ళికో..మరేదో శుభకార్యానికో, అత్యవసర పనికో మనం మన ఖాతా నుంచి కావలసిన మొత్తాన్ని తీసుకోవటానికి వీల్లేదు. వారు ఎంత ఇస్తే అంతే తీసుకోవాలని. ఇదెక్కడి చోద్యమని ఖాతాదారులు కాస్త ముందు ఆలోచన చేసి బ్యాంకులకన్నా మన ఇల్లే పదిలమని తలుస్తున్నారు. వచ్చిన సొమ్ము దేనికి ఖర్చు అవుతుందో ఎవరూ చెప్పరు. మీ సంక్షేమానికి అని ప్రభుత్వమంటే...కాదు అది మన క్షవరానికే అని తెలిసింది. జమా ఖర్చులు ఎలా ఉన్నా పారదర్శకత లేకుండా పాలన సజావుగా సాగుతోంది. హతవిధీ! ఇది నేటి బ్యాంకుల దుస్థితి.

## రైలు ఢీకొని వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి

విజయనగరం: రైలు ఢీకొని వేరేవరు చోట్ల ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్టు జిఆర్‌పి ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎల్.కోట వద్ద 300 అడుగుల దూరంలో గుర్తు తెలియని వ్యక్తిని ఎల్.కోట ,మల్లివీడు రైల్వేస్టేషన్ మధ్యలో రైలు ఢకొని మరణించినట్టు తెలిపారు. మ ృతుడి 50 -70 సంవత్సరాలు మధ్య ఉంటుందన్నారు. మతుడి వద్ద 8886443096 నెంబర్ గల సెల్ ఫోన్ ఉన్నట్టు గుర్తించామన్నారు. రెండో సంఘటనలో అదే ప్రదేశంలో కొత్తసింగరాయి గ్రామానికి చెందిన నిరుజోగి తేజ అనే యువకుడు రైల్ పట్టాలు దాటున్న సమయంలో గుర్తు తెలియని రైలు ఢకొని మరణించినట్టు తెలిపారు. పూర్తి సమాచారం కోసం 9490727521 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ రెండు ఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

## నేటి నుంచి రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు

విజయనగరం: రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు ఈ నెల 11వ తేదీనుంచి మూడురోజుల పాటు స్థానిక గురజాడ కళాభారతిలో నిర్వహిస్తున్నామని రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహకులు భీశెట్టి బాబ్జీ తెలిపారు. 5వ రాష్ట్ర పోటీలుగా నిర్వహిస్తున్న వీటిలో 11వ తేదీ ఎం.ఎస్.చౌదరి దర్శకత్వంలో షాడో లెన్ మెన్ (విజయవాడ) వారి ప్రదర్శన....పసుమర్తి సుబ్బారావు దర్శకత్వంలో ఇలా ఐతే ఎలా (విజయనగరం), సోమవారం టి.వి.రంగారావు దర్శకత్వంలో తీరుమారాలి (తెలంగాణ), మిశ్రా దర్శకత్వంలోగర్భగుడి తదుపరి కాకినాడ వారి సుందరకాం, గోపరాజు విజయ్ దర్శకత్వంలో శ్రీకారం (గుంటూరు), కె.కె.ఎల్ స్వామి మాయపార (బోరుబంద) వారి నాటికలు ఉటాయన్నారు. ఈ కార్యక్ర సంర్భంగా రసజ్ఞ వ్యవస్థాపకులుడాక్టర్ వేమలి త్రినాధరావు పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో పద్మనాభం, ఆదాడ మోహన్, ఎర్నిబాబు, భాస్కర్, కోటి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రాజ్యసభ స్థానం కల్పించాలి




విశాఖపట్నం: ఉత్తరాంధ్రలో ముస్లింల జనాభాకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం కల్పించాలని సున్ని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ మజీద్ అధ్యక్షుడు కె.హెచ్.మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ డిమాండ్ చేశారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో ఐదు లక్షలకు పైగా ముస్లింలు ఉన్నారని పేర్కొన్నారు. అయితే ఒక ముస్లిం ప్రజా ప్రతినిధి కూడా లేకపోవడం శోచనీయమన్నారు. వైఎస్సార్ హయాంలో ఇద్దరు ముస్లిం శాసనసభ్యులు మంత్రులుగా పనిచేశారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మంత్రి కూడా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ముస్లింల తరపున సమర్ధవంతమైన ఒక వ్యక్తిని రాజ్యసభకు ఎంపిక చేయాల్సిందిగా ముస్లింల తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎస్.కె.నూర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు హైదర్‌ఆలీ సింకా, మెహబూబ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## ఇది చిత్ర పరిశ్రమ పునర్నిర్మాణానికి నాంది!



మార్చి 16వ తేదీ నుంచి షూటింగ్‌లతో సహా చిత్ర పరిశ్రమకు సంబంధించిన ఏ కార్యక్రమాన్ని నిర్వహించ బోమని యువ కథానాయకుడు, తమిళ్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు విశాల్ స్పష్టం చేశారు. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల వైఖరికి నిరసనగా తాము ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. శనివారం నటుడు ప్రకాశ్‌రాజ్‌తో పాటు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

చిత్ర పరిశ్రమలో పరిష్కారం కాని చాలా అంశాలు ఉన్నాయి. అయితే ఎవరికి వారు విడివిడిగా వాటిపై పోరాడుతున్నారు. కానీ, ఒక విషయంలో మాత్రం దక్షిణాది చిత్రపరిశ్రమ ఒక కుటుంబంగా ఏకతాటిపై నిలబడింది. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల వ్యవహారశైలికి నిరసనగా మేమంతా ఒకే నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం. మార్చి 16వ తేదీ నుంచి సినిమాల విడుదల మాత్రమే కాదు, షుటింగ్‌లను కూడా రద్దు చేస్తున్నాం. కొత్త సినిమాలను ప్రారంభించం. ఆడియో విడుదల వేడుకలు జరగవు. సినిమాకు సంబంధించిన ఏ కార్యక్రమాన్ని నిర్వహించం. ఇది దక్షిణాది చిత్ర పరిశ్రమలకు అన్నింటికీ సంబంధించిన సమస్య. ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరు, చెన్నైల్లో పలు మార్లు డిజిటల్ సర్వీసు ప్రొవె%డర్లతో సమావేశమయ్యాం. అన్నీ విఫలమయ్యాయి. ఈరోజు నిర్మాతల మండలితో సానుకూలంగా చర్చలు జరిగాయి. ఇక నుంచి సినిమా ప్రదర్శనలకు సంబంధించిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలిస్తున్నాం. ఇంకా ఎంతకాలం వర్చువల్ ప్రింట్ ఫీజు(వీపీఎఫ్)ను వసూలు చేస్తారని సర్వీసు ప్రొవైడర్లను ప్రశ్నిస్తున్నా. ప్రాంతీయ చిత్రాలకు, హాలీవుడ్ చిత్రాలకూ వీపీఎఫ్ వసూలు విషయంలో అంతరం స్పష్టంగా తెలుస్తోంది. మనం ఒక కారును ఈఎంఐ పద్ధతిలో కొనుగోలు చేస్తే ఈఎంఐలు ఎప్పుడు అయిపోతాయో ఒక స్పష్టత ఉంటుంది. ఆ తర్వాత ఆ కారు మన సొంతమవుతుంది. కానీ, డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల విషయంలో ఇంకా ఛార్జీలు చెల్లిస్తూనే ఉన్నాం. ఇలా ఎన్నేళ్లు కడుతూ ఉండాలి. ఇది ప్రొడ్యూసర్, ఎగ్జిబిటర్ల పాలిట భారంగా పరిణమించింది. అందుకే డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల ముందు మేము కొన్ని డిమాండ్లను ఉంచాం. వాటిని అంగీకరించేందుకు వాళ్లు సుముఖంగా లేరు. దీంతో మార్చి 16 నుంచి పూర్తిస్థాయిలో బంద్ పాటించాలని తమిళ, కర్ణాటక చిత్ర పరిశ్రమల ప్రొడ్యూసర్స్ కౌన్సిళ్లు నిర్ణయించాయి. కర్ణాటకలో ఇతర ప్రాంతీయ సినిమాల ప్రదర్శననూ నిలిపివేస్తాం. అదే సమయంలో సినిమా ప్రదర్శనకు సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలిస్తాం. చిత్ర పరిశ్రమలో ఒక మంచి వాతావరణానికి, ఉత్తమైన దక్షిణాది చిత్రపరిశ్రమగా నిలపడానికి ఇది ఆరంభం మాత్రమే. ఇది చారిత్రక సమావేశం. భవిష్యత్‌లోనూ అందరం కలిసి ముందుకు సాగుతాం. అది పైరసీ కానీ, జీఎస్‌టీ కానీ ఏదైనా అందరం కలిసే పోరాడతాం. మా డిమాండ్లను అంగీకరించే వరకూ నిరసన కొనసాగుతుంది. దీని బంద్ చేయడం, మూత పడటం అని నేను చెప్పను. ఇది చిత్ర పరిశ్రమ పునర్నిర్మాణానికి నాంది. అన్నారు. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల ఏక ఛత్రాధిపత్యానికి తెరపడాలని ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అన్నప్రాశన రోజునే జనసేన జెండా పట్టిన కవలలు



వినడానికి కాస్త విడ్డూరంగా ఉన్నా.. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది ఈ వార్త. పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే విరాభిమానం ఉన్న ఓ ఎన్నారై తన కవల కుమార్తెల అన్నప్రాశన రోజున డబ్బు, పుస్తకం, పళ్లు మొదలైన వాటితో పాటు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ జెండాను కూడా ఉండడంతో ఆ కవలు ఇద్దరూ జనసేన పార్టీ జెండాను పట్టుకోవడంతో ఆ జనసేనాని ఆనందానికి అవధులు లేవు.

ప్రస్తుతం వైరల్ అవుతున్న ఆ కవల అన్నప్రాశన ఫోటోతో ఇచ్చిన వివరాల ప్రకారం.. అమెరికాలోని ఉంటున్న ప్రవీణ్.. పవన్ కళ్యాణ్‌కి గొప్ప అభిమాని, జనసేన ద్వారా దేశానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశించే ఎన్నారై. జనసేన పార్టీ స్థాపన నాటి నుండి పార్టీలో యాక్టివ్‌గా ఉంటూ.. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రవీణ్ మరియు ఆయన సతీమణి పల్లవి గార్లకి పుట్టిన కవలపిల్లలు వాసుకి మరియు శివాక్షకి అన్నప్రాశన వేడుక జరిగింది. అక్కడ సాంప్రదాయ వస్తువులతో పాటు జనసేన జెండా కూడా వుంచటం. కవలలిరువురూ అన్నీ వదిలి జనసేన జెండానే తాకటం అక్కడ వున్న వారందరి సంతోషానికి గురిచేసింది. ఇక ప్రవీణ్ దంపతులైతే బుల్లి జనసేనానులను చూసి తెగ మురిసిపోయారు.

ఈ కవలలిరువురూ తండ్రి లాగే రాబోవు కాలంలో జనసేనలో చేరి సమాజానికి తమవంతు కృషి చేస్తారని ఆశిస్తున్నాము అంటూ బుల్లి జనసేనానుల ఫోటోలను ఫేస్‌బుక్‌లో విపరీతంగా షేర్ చేస్తున్నారు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్.

## మైక్రో ప్యాకెట్ విధానం ద్వారా చెత్త సేకరణ

యలమంచిలి : మున్సిపాలిటీల్లో పారిశుద్యం మెరుగుకు ప్రభుత్వం దృష్టి సారించింది. పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో చెత్త సేకరణకు కొత్త విధానం తీసుకొచ్చింది. మున్సిపాలిటీల్లో మైక్రో ప్యాకెట్ విధానం ద్వారా చెత్త సేకరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీలో ఈ విధానం ద్వారా చెత్త సేకరణకు కాంట్రాక్టర్‌తో అంగీకారం కుదిరింది. పట్టణంలో సర్వే ప్రారంభమైంది. ఇప్పటి వరకూ ఒక ప్రాంతాన్ని సెక్టార్‌గా నిర్ణయించి చెత్తను సేకరించేవారు. ఆ విధానానికి స్వస్తి చెప్పి మైక్రో ప్యాకెట్ విధానం అమలు చేయనున్నారు. మూడు వందల నుంచి మూడు వందల యాభై కుటుంబాల ఉన్న ప్రాంతాన్ని మైక్రో ప్యాకెట్‌గా నిర్ణయిస్తారు. ప్రతీ ఇంటి గేటుకు రేడియం ఫ్రీక్వెన్సీ ఇడెంటిటి డోర్ నంబరులు(ఆర్‌టిఎంఎస్) కేటాయిస్తారు. ఆ డివిజన్ పారిశుద్య కార్మికుడికి ప్రత్యేక ఐడెంటీ కార్డును కేటాయించనున్నారు. ఈ కార్డును కార్మికుడు మెడలో వేసుకోవాల్సిందే.

## భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లింపు

### రైతులు సహకరిస్తే వేసవిలోనే పనులు ప్రారంభం :ఆ ర్‌డిఒ

బలిజిపేట, న్యూస్‌లీడర్ : జిల్లాలో తోటపల్లి ప్రధాన కాలువ ద్వారా వచ్చే ఖరీఫ్‌లో 20,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్‌డిఒ బి.సుదర్శనదొర తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని చెప్పారు. బలిజిపేట తహశీల్దార్ కార్యాలయంలో కాలువ ఏర్పాటుకు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బలిజిపేట, బాడంగి, బొబ్బిలి, సీతానగరం, తెర్లాం మండలాల్లో 500 మంది రైతుల 278 ఎకరాలను పిల్ల కాలువల ఏర్పాటుకు సేకరిస్తున్నామని చెప్పారు. ఈ కాలువ ద్వారా 20,500 ఎకరాలకు సాగు నీరందించేందుకు ప్రతిపాదనలు చేశామన్నారు. బలిజిపేట మండలంలో జనార్ధనపురం, పెదపెంకి, అంపావల్లి, బైరిపురం, అరసాడ, శివరాంపురం, పణుకువలస, సుభద్ర, బర్లి, అంపావల్లి గ్రామాల్లో ప్రధాన కాలువ నుంచి 9 పిల్ల కాలువలను ఏర్పాటు చేసి వాటి నుంచి 11 అదనపు పిల్ల కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. కాలువల ఏర్పాటు మండలంలో 96 ఎకరాలను 528 మంది రైతుల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు మూడు నెలల్లో పరిహారం చెల్లిస్తామన్నారు. సీతానగరం, తెర్లాం రైతులు తమ భూముల్లో కాలువ ఏర్పాటుకు పూర్తి అంగీకారం తెలిపారని, బలిజిపేట మండల రైతులు, నాయకులు సహకరించాలని కోరారు. వెంటనే పనులు ప్రారంభించి మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సాల్మన్‌రాజు, తోటపల్లి బ్యారేజీ డిఇ వేణుగోపాలరావు, డిఐఒ ఎస్‌కె.రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు రెండవ విడత పల్స్‌పోలియో

### 2.41 లక్షల మంది పిల్లలకు చుక్కల మందు - 1600 బూత్‌లు ఏర్పాటు - 3200 బృందాలు

విజయనగరం : ఐదేళ్ల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించే బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని, పల్స్ పోలియోను విజయవంతం చేయడానికి అందరూ సహకారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వి.వెంకటరావు పిలుపునిచ్చారు. ఈనెల 11న జిల్లా వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శనివారం ఉదయం డిఎంహెచ్‌ఓ కార్యాలయ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2లక్షల 41వేల మంది ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి లక్ష్యంగా నిర్దేశించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1600 బూత్‌లు, 3200 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 160 మంది సూపర్వైజర్లు, 73 మొబైల్ టీమ్‌లు, 50 ట్రాన్సిట్ టీములు సేవలందిస్తాయన్నారు. రైల్వే స్టేషన్లు, ఆర్‌టిసి కాంప్లెక్స్‌లలో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మైదాన ప్రాంతంలో ఒక లక్షా 57వేల మంది చిన్నారులు, పట్టణ ప్రాంతాల్లో 42,968, గిరిజన ప్రాంతాల్లో 41,798, నదీ తీర ప్రాంతాల్లో 324, సముద్ర తీర ప్రాంతాల్లో 1748 పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు. మొదటి రోజు 11వ తేదీన బూత్‌లలోను, 12, 13 తేదీల్లో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. డిఐఓ డా.కిశోర్ కుమార్ మాట్లాడుతూ 2014 మార్చిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించిందన్నారు. మైదాన ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధతో పోలియో వ్యాక్సిన్ వేస్తామన్నారు. గిరిశిఖర గ్రామాల్లో 75 బూత్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు.




పోలియో చుక్కలు వేసిన తరువాత చిన్న పిల్లలు అస్వస్థతకు గురైతే దగ్గరలో ఉన్న పిహెచ్‌సిలకు సమాచారం అందించాలన్నారు. ఎక్కడైనా ప ఇల్లలు అస్వస్తతకు గురైతే మహరాజా జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తామని, ఆసుపత్రిలో ప్రత్యేకంగా పిల్ల కోసం రెండు బెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఇఎంహెచ్‌ఓ టి.రవికుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.శివకుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి కె.లక్ష్మునాయుడు, పల్స్‌పోలియో నోడల్ అధికారి డా.టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**SITE FOR SALE**

విజయనగరం కాంప్లెక్స్ నుండి 7 కి.మీ. దూరంలో హనుమాన్ నగర్ లేఅవుట్ రోడ్‌లోగల II బిట్, 40 ఫీట్ రోడ్, నార్త్ ఫేసింగ్, 445 చ.గ. గల స్థలం అతి తక్కువ ధరకు అమ్మబడును.

73961 58444
81061 96929

**లెక్చరర్స్ కావలెను**

కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో గల శ్రీ సంహిత జూనియర్ & డిగ్రీ కళాశాలల యందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు కావలెను. ఎమ్.ఎస్.సి. (మేథ్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ), ఎమ్.ఏ (ఇంగ్లీష్, సాంస్క్రీట్, ఎకనామిక్స్), ఎమ్.కాం., ఎమ్.బి.ఎ. చదివిన అభ్యర్థులకు సువర్ణావకాశం. స్థానికులకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెం.73963 32333

# కోహ్లీ ఛాలెంజ్.. ధావన్ స్టెప్పులు



ముంబయి: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ తన సహచర ఆటగాడు శిఖర్ ధావన్‌కు సవాలు విసిరాడు. మైదానంలో పోటీపడి బౌండరీలు బాదే వీరిద్దరు ఇప్పుడు సామాజిక మాధ్యమం ట్విటర్‌లో ఓ సవాలు విసురుకున్నారు.

ఓ ప్రముఖ బ్యాగ్‌ల తయారీ సంస్థకు కోహ్లీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కోహ్లీ ఓ బ్యాగ్‌ను భుజానికి తగిలించుకుని స్టెప్పులేశాడు. తనలాగే బ్యాగ్ తగిలించుకుని స్టెప్పులేయాలని శిఖర్ ధావన్‌కు ఛాలెంజ్ విసిరాడు. నా కంటే మెరుగ్గా నువ్వు స్టెప్పులు వేయగలవేమో? నీ స్టెప్పులు చూపించు అని కోహ్లీ తాను స్టెప్పు లేసిన వీడియోను ట్విటర్‌లో పంచుకున్నాడు. లంక పర్యటనలో ఉన్న ధావన్.. కోహ్లీ ఛాలెంజను స్వీకరించాడు. తాను కూడా బ్యాగ్ తగిలించుకుని మీసం మెలేసి, తొడకొట్టి స్టెప్పు లేసిన వీడియోను పంచుకున్న ధావన్ దిల్‌జిత్ దోసంజ్‌కు తన సవాలు స్వీకరించాల్సిందిగా కోరాడు.

లంకలో జరుగుతోన్న ముక్కోణపు టోర్నీ నుంచి కోహ్లీకి బీసీసీఐ విశ్రాంతి కల్పించిన సంగతి తెలిసిందే.

టోర్నీలో భాగంగా లంక, బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఒక పరాజయం, ఒక విజయాన్ని నమోదు చేసుకుంది. భారత్ తన తదుపరి మ్యాచ్‌ను సోమవారం ఆడనుంది.

### రాజ్యసభకు అభ్యర్థుల ఎంపికపై

# పార్టీ తీవ్ర కసరత్తు

### పార్టీ ముఖ్యనేతలతో సీఎం భేటీ



అమరావతి : అమరావతి సచివాలయంలో సీనియర్ మంత్రులు, పార్టీ ముఖ్యనేతలతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సమావేశంలో కీలకంగా చర్చిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం తమ మూడో అభ్యర్థిని నిలబెట్టదని ప్రచారం ఉన్నా... అధికారికంగా ఇంతవరకూ ఎలాంటి స్పష్టతను అధిష్ఠానం ఇవ్వలేదు.

పార్టీ తరఫున ఇద్దరినే నిలబెట్టాలా లేదా మూడో అభ్యర్థిని కూడా బరిలోకి దించాలా అనే అంశంపై ఓ స్పష్టత వచ్చాక అప్పుడు అభ్యర్థులు ఎవరనే దానిపై కసరత్తు చేయనున్నట్లు తెలుస్తోంది. నేడ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

# జడేజా అవుట్.. అశ్విన్ ఇన్!

న్యూఢిల్లీ: గాయంతో బాధపడుతున్న ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా స్థానంలో ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు రెస్టాఫ్ ఇండియా జట్టులో చోటు దక్కింది. ఇరానీ కప్ కోసం ఎంపిక చేసిన జట్టులో అశ్విన్‌కు చోటు కల్పించినట్టు శనివారం బీసీసీఐ పేర్కొంది. జడేజా కండరాల నొప్పితో బాధపడుతున్న జడేజాకు మరింత విశ్రాంతి అవసరమని చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది.

ఇటీవల జరిగిన దేవధర్ ట్రోఫీలో భారత్-ఎ జట్టుకు అశ్విన్ నాయకత్వం వహించాల్సి ఉండగా స్వల్ప కారణంతో టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడు. ప్రస్తుతం అశ్విన్ పూర్తి ఫిట్‌గా ఉండడంతో జట్టులోకి తీసుకున్నారు.

రెస్టాఫ్ ఇండియా జట్టుకు కర్ణాటక బ్యాట్స్‌మన్ కరుణ్ నాయర్ నాయకత్వం వహించనున్నాడు. నాగ్‌పూర్‌లో ఈనెల 14-18 మధ్య ఇరానీ ట్రోఫీ జరగనుంది.



**రెస్టాఫ్ ఇండియా జట్టు**

కరుణ్ నాయర్ (కెప్టెన్), పృథ్వీ షా, అభిమన్యు ఈశ్వరన్, ఆర్.సమర్థ్, మయాంక్ అగర్వాల్, హనుమ విహారీ, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), ఆర్.అశ్విన్, జయంత్ యాదవ్, షాబాజ్ నదీమ్, అన్‌మోల్‌ప్రీత్ సింగ్, సిద్ధార్థ్ కౌల్, అంకిత్ రాజ్‌పుట్, నవ్‌దీప్ సైనీ, అతిత్ సేథ్.

### వరుసగా నాలుగోసారి ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శిగా

# భయ్యాజి జోషి ఎన్నిక



దిల్లీ: రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా భయ్యాజి జోషి మరోసారి ఎన్నికయ్యారు. మరో మూడేళ్ల వరకు అంటే 2021 వరకు జోషి జనరల్ సెక్రటరీగా కొనసాగుతారని నాగ్‌పూర్‌లో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో నిర్ణయించారు. ఈ విషయాన్ని ఆరెస్సెస్ తన ట్విటర్ ఖాతాలో పేర్కొంది. జోషి ఈ బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది నాలుగోసారి. భయ్యాజీ 2009లో తొలిసారిగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రెండుసార్లు కూడా జోషీనే ఎన్నుకున్నారు.

ప్రస్తుతం ఆరెస్సెస్ చీఫ్‌గా ఉన్న మోహన్ భగవత్ కూడా గతంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలో కేఎస్ సుదర్శన్ చీఫ్‌గా ఉన్నారు. ఈ సారి జోషి స్థానంలో జాయింట్ జనరల్ సెక్రటరీగా ఉన్న దత్తాత్రేయ హోసబాలేను తీసుకుంటారని ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే చివరికి జోషీనే మరోసారి ఎన్నుకున్నారు.

# ఐర్లాండ్‌పై బదులు తీర్చుకున్న భారత్



ఇఫొ (మలేసియా): ప్రతిష్టాత్మక అజ్లాన్‌షా హాకీ టోర్నమెంట్లో భారత్ బదులు తీర్చుకుంది. శుక్రవారం ఏ జట్టు చేతిలో అయితే ఓడిపోయి పతక ఆశలను ఆవిరి చేసుకుందో శనివారం అదే జట్టుపై గెలిచి ప్రతీకారం తీర్చుకుంది.

2-3తో ఐర్లాండ్ చేతిలో పరాజయం పాలైన భారత్ ఈ రోజు 4-1తో విజయం సాధించింది. టోర్నీలో భాగంగా ఈ రోజు భారత్-ఐర్లాండ్ మధ్య ఐదు, ఆరు స్థానాల కోసం పోటీ నిర్వహించారు.

మొదటి నుంచి దూకుడుగా ఆడిన భారత్ ఐదో నిమిషంలోనూ తొలి గోల్ నమోదు చేసింది. ఆట ముగిసే సమయానికి భారత్ ఖాతాలో 4 గోల్స్ వచ్చి చేరాయి. దీంతో 4-1 తేడాతో విజయం సాధించిన భారత జట్టు ఐదో స్థానంతో సరిపెట్టుకుంది.

# ఎంపీ శివప్రసాద్ మేలుకొలుపు



చిత్తూరు: ఆంధ్ర ప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై పార్లమెంటులో విచిత్ర వేషధారణలతో కేంద్ర ప్రభుత్వ తీరును తూర్పారబట్టిన చిత్తూరు ఎంపీ శివప్రసాద్ నియోజకవర్గంలోనూ అదే తరహాలో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం మోసగించిన తీరు, ప్యాకేజీ పేరుతో నిధులు ఇవ్వకపోవటాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించేందుకు మేలుకొలుపు పేరుతో తన నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి పట్టణంలో క్లాక్ టవర్ వద్ద డప్పు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ప్రత్యేక హోదా ఇస్తామని అధికారం చేపట్టిన భాజపా తెలుగు ప్రజలను మోసగించటం అన్యాయమని పేర్కొన్నారు. చంద్రబాబును దూరం చేసుకోవటం మోదీ ప్రభుత్వానికి తీవ్ర నష్టమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు ఉకలిగేవరకు తన పోరాటాన్ని ఆపేదిలేదని డప్పుకొడుతూ వ్యాఖ్యానించారు.

# పోటీతత్వం వల్లే అభివృద్ధి సాధ్యం

### - లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలి
### - ప్రజాప్రతినిధుల సదస్సులో మోదీ



దిల్లీ: రాష్ట్రాల మాదిరిగానే దేశాల మధ్య కూడా పోటీ ఉంటుందని.. ఆ పోటీతత్వం వల్లే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి సాధిస్తాయన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ. దిల్లీ వేదికగా జాతీయ ప్రజాపతినిధుల సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహజన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై ప్రసంగించారు.

సాధారణంగా ఒక విద్యార్థి ఒక విషయంలో బాగా రాణించినా మరో విషయంలో వెనుకబడిపోవచ్చు. అలాగే రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు కూడా ఒకేలా ఉండవు. కొన్ని అభివృద్ధి చెంది ఉంటాయి. మరికొన్ని వెనుకబడిపోయి ఉంటాయి. వెనుకబడిన జిల్లాలు తమ లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. దేశంలో అభివృద్ధి చెందిన జిల్లాతో పోలిస్తే మనం ఎక్కడున్నామో గమనించాలి. తదనుగుణంగా ప్రణాళిక రచించుకోవాలి. ఇందులో జిల్లా కలెక్టర్ల పాత్ర కీలకం. కలెక్టర్లు ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలతో పోల్చుకోవాలి. అక్కడ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలి. ఇందుకు కలెక్టర్లకు నాయకులు, ప్రజల భాగస్వామ్యం అవసరం. పనితీరు ఆధారంగానే కలెక్టర్ల బదిలీలు ఉంటాయి అని మోదీ అన్నారు.

ఇక జిల్లాలో అందరు బాలబాలికలకు విద్య అందించి.. అన్ని గ్రామాలకు విద్యుత్ ఇవ్వగలిగినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఒక గ్రామానికి విద్యుత్ ఉండి మరో గ్రామానికి లేకపోతే అది సామాజిక న్యాయం కాదన్నారు. దీనిపై అన్ని రాష్ట్రాలు చర్చలు జరపాలని ప్రధాని మోదీ సూచించారు.

### డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిపోయి క్రికెటర్ రంబుక్‌వెల్లా



కొలంబో: శ్రీలంక క్రికెటర్ రమిత్ రంబుక్‌వెల్లా తాగి కారు నడుపుతూ పోలీసులకు చిక్కాడు. తాగి వాహనం నడపడమే కాకుండా తమపై దాడి చేశాడన్న యూనివర్సిటీ విద్యార్థుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు రమిత్‌ను అరెస్ట్ చేశారు. కొలంబోలోని నవలా రోడ్డులో ఈ ఘటన జరిగినట్టు పోలీసులు ధ్రువీకరించారు. నేడు ఆయనను అలుత్‌కడే మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

18 నెలల కాలంలో రమిత్ అరెస్ట్ కావడం ఇది రెండోసారి. సెప్టెంబరు 2016లో కొలంబోలో కారు యాక్సిడెంట్ కేసులో అతడు అరెస్టయ్యాడు. అంతకుముందు 2013లో జట్టు సభ్యులతో కలిసి విండీస్ నుంచి విమానంలో వస్తుండగా ప్రమాదకరంగా ప్రవర్తించాడు. విమానం 35వేల అడుగుల ఎత్తులో ఎగురుతున్నప్పుడు బలవంతంగా కేబిన్ డోర్ తెరిచేందుకు ప్రయత్నించాడు. దీంతో విమానంలో ఉన్నవారు భయభ్రాంతులకు గురయ్యారు. అండర్-19 జట్టుకు ఆడుతునప్పటి నుంచే రమిత్‌పై పలు ఆరోపణలున్నాయి. రమిత్ తాజా అరెస్ట్‌కు గల కారణంగాలను శ్రీలంక క్రికెట్ బోర్డు అధికారులు ఇప్పటి వరకు వెల్లడించలేదు. అయితే అరెస్ట్ అయినట్టు మాత్రం పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్ లక్ష్యం 215

### బంగ్లా బౌలర్లను ఆడుకున్న లంకేయులు

కొలంబో: ముక్కోణపు సిరీస్‌లో భాగంగా శనివారం బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య మొదటి టీ20 మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలుచుకున్న బంగ్లాదేశ్ కెప్టెన్ మహ్మదుల్లా ముందుగా శ్రీలంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన లంకేయులు బంగ్లాదేశ్ బౌలర్లను ఓ ఆట ఆడుకున్నారు. నిర్ణీత 20ఓవర్లలో లంక బ్యాట్స్‌మెన్ దూకుడుగా ఆడి ఆరు వికెట్లు కోల్పోయి 214 పరుగులు సాధించింది. వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ కుశాల్ పెరీరా 74(48బంతుల్లో; 8స4, 2స6), ఓపెనర్ కుశాల్ మెండిస్ 57(30బంతుల్లో; 2స4, 5స6) ధాటిగా ఆడి స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. అంతకుముందు మరో ఓపెనర్ దనుష్క గుణతిలకా 26(19బంతుల్లో; 3స4, 1స6) కూడా దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే 4.3ఓవర్‌లో ముస్తాఫిజర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయి దనుష్క పెవిలియన్ బాట పట్టాడు. అనంతరం కుశాల్ మెండిస్‌కు జత కలిసిన కుశాల్ పెరీరా 19.2ఓవర్ వరకూ నిలిచి ఎడాపెడా బౌండరీల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో సెంచరీకి చేరువయ్యే క్రమంలో ముస్తాఫిజర్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి వెనుదిరిగాడు. చివర్లో ఉపల్ తరంగ 32(15బంతుల్లో; 4స4, 1స6) చెలరేగడంతో శ్రీలంక ప్రత్యర్థి ముందు 215పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్ధేశించగలిగింది. బంగ్లా బౌలర్లలో ముస్తాఫిజర్ రహ్మాన్ మూడు వికెట్లు పడగొట్టగా, మహ్మదుల్లా రెండు వికెట్లు, తస్కిన్ అహ్మద్ ఓ వికెట్ పడగొట్టాడు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com